

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 14, జూలై 2025 | 16 పేజీలు


# అత్యాశ వద్దు.. అప్రమత్తంగా ఉండాలి...



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే 2 లో..



# చినుకు రాల్తలేదు

**ఆకాశం వైపు ఆశగా అన్నదాత ఎదురుచూపు**

**జూలై సగం పూర్తయినా కురవని భారీ వర్షాలు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

నిత్యం సాయంత్రం కాగానే మేఘాలకు కమ్ముకొని భారీ వర్షం కురుస్తుంది అన్నట్లుగా ఉంటుంది కానీ వర్షం మాత్రం కురవడం లేదు. జూలై దాదాపు సగం పూర్తయింది ఈ నెల మొదటి వారంలోనే నైరుతి రుతుపవనాలు తాకాల్సి ఉండగా, రెండో వారం నుంచి తొలకరి వర్షాలు కురుస్తుంటాయి. అయినా ఇప్పటివరకు వాన జాడ కానరావడం లేదు.

జోరుగా వర్షాలు కురవాల్సిన సమయంలో పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల చేరువలో నమోద అవుతూ ఉక్కపోతతో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఉదయం నుంచి భానుడు ఉగ్రరూపం దాల్చుతుండడంతో ప్రజలు ఇళ్లకే పరి మితమవుతున్నారు.

2 లో..

## వంతెనపై ప్రమాదకరంగా రోడ్డు..!

### నెలలు గడుస్తున్నా పట్టింపులేని తీరు



2లో...

**గూడూరు, జూలై 13, ప్రభాతవార్త :** మండలంలో విస్తరించి ఉన్న జాతీయ రహదారిపై నెలకొని ఉన్న ఇబ్బందుల తొలిగింపులో చోటు చేసుకుంటున్న నిర్లక్ష్యం వాహనదారులకు శాపంగా మారింది. మహబూబాబాద్, వరంగల్ జిల్లాలను కలుపుతూ ఉన్న ఎన్‌హెచ్-365 రోడ్డు గూడూరు మండలంలోని మల్లన్నగూడెం క్రాస్‌రోడ్డు నుండి భూపతిపేట శివారు వరకు ఉంది.

## జర్నలిస్టులు తమ ఆరోగ్యాలపై శ్రద్ధ పెట్టాలి

### కాజీపేట ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి.. ప్రెస్ క్లబ్ లో మెగా హెల్త్ క్యాంపు సక్సెస్



2లో...

**హనుమకొండ బ్యూరో, ప్రభాత వార్త :** కాలంతో పోటీపడుతూ, నిత్యం ఉరుకులు, పరుగులతో వార్తలు సేకరించి సమాజానికి అందించే జర్నలిస్టులు తమ ఆరోగ్యాలపై కూడా శ్రద్ధపెట్టాలని కాజీపేట ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి అన్నారు. జర్నలిస్టులు, డాక్టర్లు, పోలీసులు సమాజానికి దిక్సూచి అని చెప్పారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టుల కోసం ఆదివారం ప్రెస్ క్లబ్ లో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

# జర్నలిస్టులు తమ ఆరోగ్యాలపై శ్రద్ధ పెట్టాలి

## కాజీపేట ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి.. ప్రెస్ క్లబ్ లో మెగా హెల్త్ క్యాంపు సక్సెస్

**హనుమకొండ బ్యూరో, ప్రభాత వార్త**

కాలంతో పోటీపడుతూ, నిత్యం ఉరుకులు, పరుగులతో వార్తలు సేకరించి సమాజానికి అందించే జర్నలిస్టులు తమ ఆరోగ్యాలపై కూడా శ్రద్ధపెట్టాలని కాజీపేట ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి అన్నారు. జర్నలిస్టులు, డాక్టర్లు, పోలీసులు సమాజానికి దిక్సూచి అని చెప్పారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టుల కోసం ఆదివారం ప్రెస్ క్లబ్ లో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయటం, జర్నలిస్టులకు ఉచిత పరీక్షలు, వైద్యం అందించటం, మందులుసైతం ఉచితంగా ఇవ్వటం అభినందనీయమని అన్నారు. ఏకశిలా హాస్పిటల్స్ ఛైర్మన్ కుందూరు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ వైద్యులు సేవాభావంతో పనిచేస్తారని, వారిని జర్నలిస్టులు పాజిటివ్ కోణంలో చూడాలని సూచించారు. జర్నలిస్టులకు తాను అన్నివిధాలా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో సేవలందించిన డాక్టర్లు, వైద్య సిబ్బందిని సత్కరించిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గం, వివిధ యూనియన్ల బాధ్యులు సత్కరించారు. వైద్య పరీక్షల కోసం ఈసీజీ, టూడీ ఈకో మెషిన్లు ఏర్పాటు చేసి వైద్య సిబ్బందిని సమకూర్చిన ఏకశిలా హాస్పిటల్స్ ఛైర్మన్ కుందూరు కరుణాకర్ రెడ్డికి జర్నలిస్టులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఇన్స్ పెక్టర్ మచ్చ శివకుమార్, సుబేదారి ఇన్స్ పెక్టర్ రంజిత్ లతో పాట్లు డాక్టర్లు, వైద్యసిబ్బందికి శాలువాలతో సత్కరించి, ప్రెస్ క్లబ్ చిత్రంతో కూడిన మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వేముల



నాగరాజు, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, అల్లం రాజేష్ వర్మ, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, పెద్దపెల్లి వరప్రసాద్, పొడిచెట్టి విష్ణువర్ధన్, వలిశెట్టి సుధాకర్, ఈసీ మెంబర్లు జనగాని ఆంజనేయులు, ఎండీ నయీం పాషా, కందుకూరి సంజీవ్, వివిధ సంఘాల నేతలు గాడిపెల్లి మధు, తోట సుధాకర్, కంకణాల సంతోష్, వల్లాల వెంకటరమణ, వర్ధెల్లి లింగయ్య, గడ్డం కేశవమూర్తి, దుంపల పవన్, అచ్యుత రఘునాథ్, చెరుకు వేణుప్రసాద్, నాగరాజు, మైదం సుధాకర్, కట్ట రాజు, రామకృష్ణాచారి, ప్రభాకర్, రామాచారి, టీవీ రాజు, కుమారస్వామి, కృష్ణకుమార్ రెడ్డి, కిరణ్, సాంబశివరావు, శోభన్, శర్మ, రమేశ్ బాబు, సుధాకర్, మున్నా, తిరుమల్, బుచ్చిరెడ్డి, సాల్మన్, సాయిరెడ్డి, శ్రీనివాస్, ఆర్వీ ప్రసాద్, రవి, రజాక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మెగా హెల్త్ క్యాంప్ సక్సెస్గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం 9:30 గంటలకు వైద్యులు, జర్నలిస్టులతో కలసి వైద్యశిబిరాన్ని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ప్రారంభించారు. ఉదయం ప్రారంభమైన హెల్త్ క్యాంపు మధ్యాహ్నం వరకు కిటికిటలాడింది. శనివారం రక్త పరీక్షలు చేసుకున్న జర్నలిస్టులతో పాటుగా సాదారణ చెకప్ లకోసం పలువురు జర్నలిస్టులు హజరయ్యారు. రక్త పరీక్షల రిపోర్ట్ ల ఆధారంగా ఈసీజీ, టూడీ ఈకో పరీక్షలు నిర్వహించారు. వాటి ఆధారంగా కార్డియాలజిస్టులు డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ కూరపాటి మధు, డాక్టర్ వివేక్, డాక్టర్ లావణ్య, న్యూరో వైద్యులు డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ శ్రీచరణ్, ఫిజీషియన్లు డాక్టర్ వైద్యం గౌతం, డాక్టర్ మహేష్ లు పాల్గొని వైద్య సేవలందించారు. వైద్య శిబిరంలో పాల్గొన్న జర్నలిస్టులకు మందులు రాసి, తగు సూచనలు చేశారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ ఆధారంగా జర్నలిస్టులకు ఉచితంగా మందులు అందజేశారు.

## అత్యాశ వద్దు.. అప్రమత్తంగా ఉండాలి...

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే.**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** అత్యాశ, అవగాహన లేకపోవడమే సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. సైబర్ నేరాల నియంత్రణకు స్వీయ అప్రమత్తత, అవగాహన కలిగిఉండటం అవసరమని ఆదివారం ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు డిజిటల్ అరెస్ట్ అనగానే భయపడవద్దని, నిర్భయంగా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే యువత బెట్టింగ్ యాప్ ల జోలికి వెళ్ళవద్దని ఎస్పీ హెచ్చరించారు. అంతేకాకుండా సోషల్ మీడియా ద్వారా వచ్చే లింకులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాటిని క్లిక్ చేసి మోసపోవద్దని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ మధ్య కాలంలో కొంత మంది సైబర్ నేరగాళ్లు నకిలీ పీఎం కిసాన్, ఎస్ బిఐ రివార్డ్ అనే ఏపీకే ఫైల్స్ వాట్సాప్, టెలిగ్రామ్ మరియు సోషల్ మీడియా ద్వారా పంపిస్తున్నారని, పొరపాటున ఇలాంటి లింక్స్ క్లిక్ చేసి అప్లికేషన్ ఇన్స్టాల్ చేశారంటే మీ ఫోన్ హ్యాక్ అయి వినియోగదారుడి ఫోన్ లో గల ఓటీపీ లు, బ్యాంక్ వివరాలు మరియు వ్యక్తిగత వివరాలు చోరికి గురై సైబర్ నేరగాళ్ల అధీనంలోకి వెళతాయని, ఆపై బాధితుడి వాట్సాప్ ఖాతాను హైజాక్ చేసి, అదే నకిలీ లింక్ ను అతని ఫోన్ లో ఉన్న కాంటాక్ట్స్ లకు ఆటోమేటిక్ గా పంపిస్తుందనీ, ఈ మోసాల ద్వారా బాధితులు ఆర్థిక నష్టాలు, డేటా చోరికి గురవుతారని, ఇలాంటి నకిలీ ఏపీకే ఫైల్స్ మోసాల బారిన పడకుండ ఉండాలంటే ప్రజలు వాట్సాప్ లో అనుమానస్పద లింక్ లను క్లిక్ చేయరాదని అన్నారు. ఇలాంటి పీఎం కిసాన్ యోజన లేదా ఎస్ బిఐ రివార్డ్ పేరుతో ఏపీకే లింక్స్ వచ్చినప్పుడు వాటిని వెంటనే తొలగించాలని పేర్కొన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు లేదా ఓటిపిలు ఎవరితోనూ షేర్ చేయకుండా ఉండాలని తెలిపారు. ఈలాంటి సమాచారం ప్రభుత్వ సంస్థలు అడగవని, ఇలాంటి సంఘటనలు జరిగిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబరు కు కాల్ చేసి రిపోర్ట్ చేయాలని ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు.



## వంతెనపై ప్రమాదకరంగా రోడ్డు..!

### నెలలు గడుస్తున్నా పట్టింపులేని తీరు

**గూడూరు, జూలై 13, ప్రభాతవార్త :** మండలంలో విస్తరించి ఉన్న జాతీయ రహదారిపై నెలకొని ఉన్న ఇబ్బందుల తొలిగింపులో చోటు చేసుకుంటున్న నిర్లక్ష్యం వాహనదారులకు శాపంగా మారింది. మహబూబాబాద్, వరంగల్ జిల్లాలను కలుపుతూ ఉన్న ఎన్హెచ్-365 రోడ్డు గూడూరు మండలంలోని మల్లన్నగూడెం క్రాస్రోడ్డు నుండి భూపతిపేట శివారు వరకు ఉంది. ఇటు మహబూబాబాద్ వైపు నుండి మండలంలోకి ప్రవేశించే బొద్దుగొండ ప్రాంతంలోనే ఎన్హెచ్పై ఒక చోట రోడ్డు ఇబ్బందికరంగా ఉండగా సంవత్సరాల తరబడిగా దానిని పునరుద్దరించే చర్యలు లేకుండా పోయాయి. ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోలేని పరిస్థితి ఉంది. చివరకు పోలీసులు రంగంలోకి దిగి తాత్కాలికంగా గుంతలు పూడ్పించాల్సి వచ్చింది. ఇక గూడూరు మండల కేంద్రంలో జాతీయ రహదారికి సంబంధించి పనులు ఇంకా కొన'సాగుతూ'నే ఉన్నాయి. ప్రస్తుతం రోడ్డుకు ఇరువైపులా చేపట్టిన సిసి పనులకు ఆదిలోనే హంసపాదు అన్నట్టుగా మారిపోయి అవి అర్థాంతరంగా నిలిచిపోయాయి. ఈ పరిస్థితి ఇలా ఉంటే ఇదే జాతీయ రహదారిపై గూడూరు-భూపతిపేటల మధ్య ఉన్న రాళ్లవాగు వంతెనపై రోడ్డు బిటి లేచిపోయి పలుచోట్ల గుంతలు ఏర్పడి వాహనదారులకు ప్రమాదకరంగా తయారైంది. గతంలో కూడా ఇదే పరిస్థితి తలెత్తినప్పుడుకూడా సమస్యను పరిష్కరించే దిశగా సంబంధితశాఖ వారు సకాలంలో స్పందించకపోవడంతో ఇక్కడ కూడా పోలీసులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టగా ఆ తర్వాత బిటి వేసారు. ఇప్పుడు మళ్లీ బిటి లేచిపోయి గుంతలు ఏర్పడ్డాయి. నెలల తరబడిగా ఈ పరిస్థితి ఉన్నా దాని గురించి పట్టించుకోకుండా వదిలేస్తున్నారు. గూడూరు మండలంలో ఎన్హెచ్ నిర్మాణం స ందర్భంగా ఆ మార్గంలో ఉన్న అన్ని వాగులు, కాలువలపై ఉన్న పాత వంతెనలు, కల్వర్టులు తొలిగించి కొత్తవి నిర్మించినప్పటికీ ఒక్క రాళ్లవాగు వంతెనను మాత్రం పాతదానినే కొనసాగిస్తుండడం కూడా గమనార్హం. ఏది ఏమైనా ఇప్పటికైనా ఎన్హెచ్ అధికారులు రాళ్లవాగు వంతెనపై గుంతలు పడిన రోడ్డును పునరుద్దరించాలని వాహనదారులు కోరుతున్నారు.






## అమెరికా స్వప్రయోజనాల కోసమే యుద్ధాలు

*యుద్ధాలతో మానవ సమాజానికి తీవ్ర నష్టం*

*అమెరికాకు వత్తాసు పలికే మోడీ విధానాలు దేశానికి హానికరం*

*టీఎస్ డీఎఫ్ ఆధ్వర్యంలో యుద్ధం ఎవరి కోసం రాష్ట్ర సదస్సులో వక్తలు*

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త**

అమెరికన్ సామ్రాజ్యవాదుల స్వప్రయోజనాల కోసమే కోసమే ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలను ప్రేరేపిస్తున్నారని యుద్ధాలతో మానవ సమాజానికి తీవ్ర హానికరమని జస్టిస్ చంద్రకుమార్, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అధికార ప్రతినిధి జేవి చలపతిరావు, సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ సభ్యులు గుర్రం విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక (టీఎస్ డిఎఫ్) ఆధ్వర్యంలో యుద్ధాలు ఎవరికోసం అనే అంశంపై రాష్ట్ర సదస్సు టీఎస్ డీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి అధ్యక్షతన వరంగల్ పోచం మైదాన్ లోని అబ్బూస్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలపై పెత్తనం చెలాయించడానికి దోచుకోవడానికి అమెరికా శక్తి వంచన లేకుండా యుద్ధాలను ప్రోత్సహిస్తున్నదని ఈ క్రమంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు వెనుకబడిన దేశాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధాలు మానవ సమాజంపై తీవ్ర ప్రభావం చూపించి పర్యావరణం దెబ్బతిని ఆర్థికంగానే కాకా వేలాదిమంది ప్రాణ నష్టాలతో భవిష్యత్తు లేకుండా చేస్తున్నాయని ఇప్పటికే గాజా ఇరాన్ పాలస్తీనా ఇతర కొన్ని దేశాలు యుద్ధాల వల్ల కోలుకోని విధంగా దెబ్బతిన్నాయని అభం శుభం తెలియని పసికూనలు మహిళలు సైతం ప్రాణాలు కోల్పోయారని, అమెరికా కనీస మానవత్వం లేకుండా విలువలు కోల్పోయి వ్యవహరిస్తున్నదని అలాంటి అమెరికాకు భారత పాలకులు వత్తాసు పలకడం సిగ్గుచేటని పాకిస్తాన్ తో సయోధ్య కుదుర్చామని గొప్పలు చెబుతున్న ట్రంప్ ఆచరణలో ఇతర దేశాల మధ్య చిచ్చు ఎందుకు ఆర్పటం లేదని అమెరికా ట్రంప్ ఆడేవి అన్ని నాటకాలేనని అంతా తెలిసిన మోడీ ప్రభుత్వం మాత్రం మన స్వప్రయోజనాలను మాని అమెరికా ప్రయోజనాల కోసం కార్పొరేట్ వ్యక్తుల కోసం సాగిలపడడం ఆందోళన కలిగిస్తున్నదని ఇప్పటికైనా అలాంటి పద్ధతులను మానుకోవాలని హెచ్చరించారు. అలాగే యుద్ధాలకు వ్యతిరేకంగా ప్రపంచ శాంతి కోసం మానవ సమాజం మనుగడ కోసం దోపిడి లేని రాజ్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అందులో భాగంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ (యు), సిపిఐ జిల్లా కార్యదర్శిలు పెద్దారపు రమేష్, మేకల రవి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కే విశ్వనాథ్, గ్రేటర్ కార్యదర్శి రాచర్ల బాలరాజు, ఉమ్మడి జిల్లా నాయకులు నున్న అప్పారావు, లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కనపెల్లి యాదగిరి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, ఆర్.ఎస్.పి కౌడగాని శివాజీ, ఇనాం రాష్ట్ర నాయకులు మహమ్మద్ అబ్దుల్ నబీ జుబేర్ మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వంగల రాగసుధ ప్రసంగించగా కార్మిక నాయకుడు మాలోత్ సాగర్ ప్రజా సంఘాల నాయకులు గోనె కుమారస్వామి నర్ర ప్రతాప్ భైరబోయిన నరసయ్య వల్లందాస్ కుమార్ ఓదెల రాజన్న యూపీఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నన్న వెంకన్న జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమోళి నాగెల్లి కొమరయ్య మంద రవి గడ్డం నాగార్జున మాస్ సావిత్రి చుంచు జగదీశ్వర్ కనకం సంధ్య కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు లేని ఊరు...పిట్టలగూడెం

*రాజాపేట, జులై 13 ప్రభాతవార్త*

స్వాతంత్ర భారతంలో పల్లెలే పట్టు గొమ్మలు... పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యమంటారు. 78 ఏళ్ల రాజ్యాంగ భారతావనిలో గ్రామానికి రోడ్డు లేకపోవడం దురదృష్టకరం. యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం నెమిల మధిర గ్రామమైన పిట్టలగూడెం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నది. గ్రామానికి వెళ్లేందుకు ప్రధాన సమస్య రోడ్డు. బీటీ రోడ్డు కాదు మామూలు రోడ్డే లేదు. నెమిల



గ్రామం నుంచి మూడున్నర కిలోమీటర్లు రోడ్డు వేయాల్సి ఉన్నది. రెండున్నర కిలోమీటర్లు నక్షపానాది ఉండగా కిలోమీటర్ పట్టా భూమిగా ఉన్నది.ఏళ్ల తరబడి సమన్వయంతో చేసుకున్న మార్గముగా నడక బాట, తర్వాత బండ్ల బాటగా కొనసాగుతున్నది. ఎస్ టి సుగాలిస్ సామాజిక వర్గానికి చెందిన 70 కుటుంబాలు ఉండగా 100 మంది ఓటర్లు ఉన్నారు. ప్రాథమిక పాఠశాల ఉండగా ఇద్దరు టీచర్లు, ఒక అంగన్వాడీ స్కూల్ టీచర్, ఆయా ఉన్నారు. అభివృద్ధిలో అక్షరాస్యత లో అన్నిటిలో వెనుకంజలో ఉన్నారు. మహిళా సంఘం లో కూడా సభ్యులుగా లేరు. 50 మంది మహిళల్లో ఒకే ఒక మహిళ ఆరవ



తరగతి చదవగా ఇద్దరు యువకులు మాత్రమే ఇంటర్ వరకు చదివారు. చదువు పట్ల ఇప్పుడిప్పుడే కొందరికి అవగాహన కలిగి పాఠశాలకు హాస్టళ్లకు వెళ్తున్నారు. ఆస్పత్రికి పోవాలన్న చదువుకోవాలని ఇతర ప్రదేశాలకు పోవాలన్నా దారి సమస్య ఎదురవుతున్నది. మోటార్ సైకిల్, ఎక్సెల్ మీద తప్ప కార్లు, బస్సులు పోలేని విధంగా దారి ఉన్నది. అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఆసుపత్రికి పోవాలంటే గర్భిణీలు, రోగులు దేవుడు మీదే భారం మోపుతున్నారు. ఎమర్జెన్సీ అయితే ఆశలు వదులు కోవాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టార్పాన్ కవర్లు కట్టిన గుడిసెల్లోనే నివాసం పిట్టలగూడెంలో 70 కుటుంబాలు ఉండగా 2005లో నిర్మించిన 24 మాత్రమే స్లాబ్ ఇండ్లు ఉన్నాయి. గుంజలు సాయంతో తాటాకు పందిర్లు, 36 గుడిసెలు టార్పాన్ కవర్లు కట్టుకొని అందులోనే నివాసం ఉంటున్నారు. ఉపయోగకరమైన వస్తువులు దాచి పెట్టుకోవడానికి కూడా వారి వాహనాలు బాక్స్ లనే వాడుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లు రాలే.. 50 కుటుంబాలు ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే గ్రామంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు కాలేదని ఆవేదన చెందుతున్నారు. అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా పిట్టల గూడెం లోనే మంజూరు కాకపోవడంతో మేము ఉన్నామా? లేమా? మాకు ఓట్లు ఉన్నాయి మమ్మల్ని గుర్తించండి! అని గ్రామస్తులు అంటున్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని చెబుతున్న మాటలు ఈ ఊరిలో



అమలు కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక కోటా లో ఇండ్లు మంజూరు చేయాలని, గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా అధికారులు చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు. ఒకే కుటుంబం మొదలుకొని పిట్టలగూడెం గ్రామానికి ఒకే కుటుంబంగా మొదలు తుమ్మల రామోజీ 40 సంవత్సరాల క్రితం వలస వచ్చారు. ఆ తర్వాత కొంచెం కొంచెం బంధువులంతా జమ అయ్యి గుడిసెలు నివాసం ఏర్పాటు చేసుకుని శాశ్వతంగా 70 కుటుంబాల వరకు జమ అయ్యారు. రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఓటర్ కార్డులు ఉన్నాయి. ఆరుగురికి ఆసరా పెన్షన్లు కూడా వస్తున్నాయి. వేట వారి ప్రధాన జీవన ఆధారం. వాటి మీదనే ఆధారపడి జీవిస్తూ ఉండగా ప్రస్తుతం కొందరు సీజనల్ వ్యాపారం చేస్తున్నారు. మామిడి తోటలు గుత్తా పట్టడం, పండ్ల వ్యాపారం, మొక్కజొన్న కంకులు కాల్చి అమ్మడం చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. చద్దన్నమే వారికి పరమాన్నం పిట్టలగూడెం గ్రామస్తుల ఆహారం జీవన విధానం కూడా విచిత్రంగానే ఉన్నది. ఉదయం వండిన గంజిని దాచిపెట్టి సాయంత్రం వండిన అన్నము ఆ గంజిలో వేసుకొని తింటారు. పులియబెట్టిన ఆహారం తిని పెద్దల కాలం నుంచి వచ్చిన ఆహారాలవాట్లను కొనసాగిస్తున్నారు. మంచి బ్యాక్టీరియా తయారు కావడానికి పులియపెట్టిన ఆహారం మానవ శరీరానికి ఎంతో మేలు అని ఇప్పుడు డాక్టర్ ఖాదర్ వలీ లాంటి



సిరిధాన్యాల నిపుణులు సూచనలు ఇవ్వడం ప్రచారం చేయడం వింటూ ఉన్నాము. ఎక్కువమంది కట్టెల పొయ్యినే వంటలకు ఉపయోగిస్తున్నారు. కొందరికి మాత్రం నిత్యం ఏదో రకమైన మాంసం లేనిదే ముద్ద దిగదు అంటున్నారు. ఎన్నికలప్పుడే దారి మాట... పిట్టలగూడెం గ్రామంలో ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం నాయకులు అందరూ దారి గురించి మాట్లాడుతారని గ్రామస్తులంటున్నారు. సర్పంచ్,ఎంపీటీసీ, జెడ్పిటిసి, ఎమ్మెల్యే, ఎంపీ ఏ ఎన్నికలు వచ్చినా ఉపన్యాసాలు దంచి కొట్టడం ఓట్లు వేసుకున్నాక అటువైపు చూడకపోవడం తంతు కొనసాగుతూ ఉన్నదని గ్రామస్తులు అంటున్నారు. అధికారులను ప్రజాప్రతినిధులను కలిసి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న దారి సమస్య తీర్చడం లేదని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే బీటి రోడ్డు మంజూరు చేయాలని వేడుకుంటున్నారు. త్వరలోనే గ్రామ సందర్శన చేసి సమస్యలన్నీ పరిష్కరిస్తా : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య...... పిట్టలగూడెం గ్రామాన్ని త్వరలోనే సందర్శించి సమస్యలన్నీ స్వయంగా అడిగి తెలుసుకుని పరిష్కారం చేయనున్నట్లు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇటీవల రాజపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు.

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం

*ఆలేరు జులై 13 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని, పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం ఆలేరు మండలం మంతపురి గ్రామం లో గ్రామానికి చెందిన పల్లె శ్రీనివాస్ గౌడ్ కు ఇటీవల టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవ్వడంతో ఆత్మీయ సమ్మేళనం సన్మాన సభలో మాట్లాడుతూ మంతపురి గ్రామం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని, గ్రామాన్ని దత్తత తీసుకొని, పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని ప్రతి ఒక్కరికి రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తానని, మండలంలో మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని



పేర్కొన్నారు.స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆమోదించడం కాకుండా విద్యా ఉపాధి అవకాశాల్లో రేవంత్ రెడ్డి ఒక రెడ్డి బిడ్డ అయినా బీసీలకు పెద్దపీట వేశారని ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ దక్కిందని. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ముందుకు సాగుతుందని ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని అన్నారు.అనంతరం టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు పల్లె శ్రీనివాస్ గౌడ్, జనగాం ఉపేందర్ రెడ్డి కి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో డీసీసీ అధ్యక్షులు ఆడేం సంజీవ రెడ్డి, ఏ ఎం సీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎల్లంల సంజీవరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, ఏ ఎం సీ డైరెక్టర్ సత్యం, రాష్ట్ర ఓ బి సీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, మాజి ఎంపీటీసీ అరె ప్రశాంత్, మాజి ఎంపీపీ గంధ మల్ల అశోక్, వట్టిపల్లి శ్రీనివాస్,కుళ్ళ నర్సింహులు,పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కాంగ్రెజ్ వెంకటేశ్వర్లు రాజు,మల్లెల శ్రీకాంత్, గ్రామ శాఖ అధ్యక్షులు నోముల చంద్రశేఖర్, మండల నాయకులు కోరుటూరి సత్తిష్, కర్రే అజయ్, పల్లె శ్రీనివాస్,పెరపు స్వామి, బాలు, జహంగీర్, అఖిల్,కస్తూరి వెంకటేష్ పాల్గొన్నారు

## పేదలకు అండగా బీర్ల ఫౌండేషన్ సేవలు

*ఆలేరు జులై 13 ప్రభాతవార్త*



ఆలేరు మండలం శర్బనాపురం గ్రామానికి చెందిన బోడ మల్లయ్య అనారోగ్య రీత్యా రోజు బయోప్సాప్ మిషన్ రోజు వాడాలని డాక్టర్ల చెప్పడంతో మిషన్ కొనడానికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని కలిసి సమస్య చెప్పగా వెంటనే స్పందించిన ఆయన మిషన్ కొనడానికి 25000/ రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి పేద కుటుంబానికి అండగా బీర్ల ఫౌండేషన్ ఉంటుందని, విద్య, వైద్యం, పేదింటి ఆడపిల్ల పెళ్లికి పెళ్లి కనుక లకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఫౌండేషన్ ముందుకు సాగుతుందని, అంతేకాకుండా పేదలకు ఎలాంటి కష్టమొచ్చినా బీర్ల అనిత సారధ్యంలోని బీర్ల ఫౌండేషన్ అండగా ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం బోడ శ్యామల,శర్భానపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మరియ బీర్ల ఫౌండేషన్ ఛైర్మన్ బీర్ల అనిత ఐలయ్య కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదల్ మండల అధ్యక్షుడు సైదాపురం సురేష్, గ్రామశాఖ అధ్యక్షుడు బుగ్గ నరేష్, మండల నాయకులు నాయకులు బుగ్గ నవీన్, బోడ నరేష్, సీత సత్యనారాయణ, బోడ నర్సింహులు తదితరులు ఉన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

*గరిడేపల్లి జూలై 13 ప్రభాతవార్త*

రాయినిగూడెం గ్రామంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామాంజిగౌడ్ మాజీ ఎంపీటీసీ బాల్దూరి సందీప్ లు ఆదివారం పంపిణీ చేశారు,రాచమల్ల సావిత్రి 60000 రూపాయలుకోల నిర్మల 60000 రూపాయలుగుండు స్వాతిక్ గౌడ్ 96000 రూపాయలుగూడేపూ నీలమ్మ 40000 కారంగుల స్వాతి 26500 రూపాయలుఎల్లావుల ఇస్తారయ్య 23000 రూపాయలుకట్టేకోల మనషా 20000 రూపాయలుగుండు సీతయ్య 24000 రూపాయలుగుండు వేంకటేశ్ం 18000 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండు గురవమ్మ గురవయ్య గరిడేపల్లి మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు గుండు గురవయ్య యూత్ అధ్యక్షుడు గుండు అశోక్ నియోజకవర్గ యూత్ నాయకుడు గుండు నరేష్,



సిపిఎంగ్రామ కార్యదర్శి దోసాపాటి సుధాకర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు గుండు సైదులు అమరారపు కర్ణాకర్ అమరారపు బాబు గుండు మహేష్ మేకపోతుల రాంబాబు కోల నాగరాజు పాషం పుల్లయ్య కట్టకోల కోటేష్ కోల నగేష్ కారంగుల మురళి బాలు గూడేపూరి గోపి రాచమల్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## సైదులు కుటుంబానికి చేయూత

*గరిడేపల్లి జూలై 13 ప్రభాతవార్త*

కల్మలచేరువు గ్రామానికి చెందిన ట్రాక్టర్ మెస్త్రి షేక్ సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ట్రాక్టర్ ఓనర్ ల యూనియన్ ఆధ్వర్యంలో 106000 ఆయన కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు, సైదులు కుటుంబానికి మాజీ సర్పంచ్ మూలగుండ్ల విజయ సీతారాం రెడ్డి 100 కెలోల బియ్యం అందజేశారు,.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయ సీతారాం రెడ్డి,మాజీ ఎంపీటీసీ గుండ్ల సత్యనారాయణ రెడ్డి,మీసాల యోహాన్,యెడవెల్లి చంద్రశేఖర్ రెడ్డి,బచ్చలకూరి కృష్ణప్రసాద్, బొల్లగాని నాగేష్,అమరవరపు బాబు, రాములు,సుధాకర్,బొల్లగాని సైదులు,పొట్టేపంగు హుస్సేన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




## గ్రామీణ విద్యార్థులకు సీఎస్సీ ఒలంపియాడ్ ద్వారా గొప్ప అవకాశాలు

*భూపాలపల్లి, జూలై13, ప్రభాతవార్త*

గ్రామీణ విద్యార్థులకు సీఎస్సీ ఒలంపియాడ్ 6.0 గొప్ప అవకాశాలను కల్పించటం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేనేజర్ రేపాల మాధురి తెలిపారు. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులలో నైపుణ్యాలను అభివృద్ధి చేయటంలో ముఖ్య భూమిక పోషిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన 16వ సీఎస్సీ దినోత్సవం సందర్భంగా అధికారికంగా ప్రారంభించటం జరిగిందన్నారు. సెంటర్ ఫర్ డిజిటల్ సర్వీస్ ఆద్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించబడే ఈ ఒలంపియాడ్‌లో 3వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొనవచ్చని, సైన్స్, గణితం, ఇంగ్లీష్, సైబర్ సెక్యూరిటి వంటి ముఖ్యమైన విషయాల్లో ప్రతిభను వెలికితీయడమే ఈ పోటీల ముఖ్య లక్ష్యమని అన్నారు. ఈ ఏడాది ప్రత్యేకంగా గ్రామీణ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు దృష్టిలో ఉంచుకొని రూపొందించబడిన ఈ కార్యక్రమంలో అన్‌లైన్‌లో టెస్ట్ రాసే అవకాశం ఉందన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 410 సీఎస్సీ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఇతర సమాచారం కోసం 7842835719 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## తీన్మార్ మల్లన్న పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షుడు మేనం సంతోష్ పటేల్**

*మల్హర్ రావు, జులై 13, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ప్రధాన కూడలి హనుమాన్ సెంటర్ వద్ద ఆదివారం తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షుడు మేనం సంతోష్ ఆధ్వర్యంలో క్యూ న్యూస్ కార్యాలయం పై జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మేనం సంతోష్ మాట్లాడుతూ బీసీ వర్గాలు ఏకమవుతున్న సందర్భాన్ని చూసి ఓర్వలేక తీన్మార్ మల్లన్న పై మరియు క్యూ న్యూస్ కార్యాలయం పై దాడి చేయడం అప్రజాస్వామికమని, ఇలాంటి దాడులకు భయపడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. భవిష్యత్తులో బీసీ రాజ్యాధికారం సాధిస్తామని, ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని సంతోష్ పటేల్ హెచ్చరించారు.

## డాక్టర్ చీదళ్ల ప్రవీణ్‌ను అభినందించిన జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు

*కొత్తగూడెం టౌన్, జూలై 13 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని శ్రీ షణ్ముఖ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ముత్యాలంపాడు గ్రామానికి చెందిన ఇస్రం వజ్రమ్మ, వయస్సు 94 సం.రాలు, బాత్ రూమ్ లో కాలుజారి, తుంటి ఎముక విరిగి, ఇబ్బంది పడుతుండగా, డా.జి.యస్. ఆర్.చారిటబుల్ ట్రస్ట్ వారిని సంప్రదించగా ట్రస్ట్ వాళ్ళు శ్రీ షణ్ముఖ హాస్పిటల్ డాక్టర్ ప్రవీణ్ చీదళ్ళ ను సంప్రదించగా, పేషంట్ శ్రీమతి వజ్రమ్మ ను హాస్పిటల్ చేర్చుకొని, పేషంట్ వారి కుటుంభ సభ్యులకు ధైర్యం చెప్పి, ఆరోగ్య శ్రీ పథకంలో పూర్తి ఉచితంగా వైద్యం చేసి, వృద్దురాలికి తుంటి ఎముక ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి ఉచితంగా చేసిన డా. ప్రవీణ్ ఆర్థో ను కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపిన డా. జి.యస్.ఆర్.కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు, పేద ప్రజలకు, గిరిజన ప్రాంతం అయిన కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలని డాక్టర్‌తో పాటు సిబ్బందిని కోరినారు.

## నేడు మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు పర్యటన

*కాటారం /మహాముత్తారం/ మహాదేవపూర్, ప్రభాతవార్త*

నేడు ఉదయం 9:30 నిమిషాలకు మహాదేవపూర్ లోని జెడ్పి హెచ్ ఎస్(గర్ల్స్ ) పాఠశాలలో హైదరాబాద్ గివ్ఎన్ జీ ఓ వారి ద్వారా 650 మంది విద్యార్థులకు మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా స్కూల్ షూస్, స్పోర్ట్స్ షూస్ అందజేయనున్నారు. ..ఉదయం 11:00కు బిఎల్ ఎం గార్డెన్స్ కమ్యూనిటీ హాలులో కాటారం, మహా ముత్తారం, మల్హర్ రావు, మహాదేవపూర్, పలిమెల మండలాల్లోని స్వయం సహాయక మహిళా గ్రూపులకు వడ్డీ లేని రుణాల కింద 70 లక్షలు, భీమ కింద 74 లక్షల చెక్కులను లబ్ధిదారులకు మంత్రి చేతుల మీద అందజేయనున్నట్లు తెలిపారు. ఉదయం 12:30కు మహాముత్తారంలోని కోటి 20 లక్షలతో నూతనంగా నిర్వహించిన ఎంపీడీవో కార్యాలయం భవనాన్ని మరియు నూతన పాక్స్ భవనాన్ని ప్రారంభోత్సవం చేయనున్నరని తెలిపారు. ఉదయం 1:00 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మహాముత్తారంలో నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. ..మధ్యాహ్నం 2:00లకు బోర్ల గూడెం నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన, అంగన్వాడి నూతన భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

## గ్రామపంచాయతీ జిల్లా జేఏసీ కమిటీల నియామకం

*మహాముత్తారం, జులై 13, ప్రభాతవార్త*



తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జేఏసి కోశాధికారి సామల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా జేఏసీ అధ్యక్షులు అనసనూరి రాజావీర్, కార్యదర్శి ముష్క రమేష్, ఉపాధ్యక్షులు చిట్యాల శశి కుమార్ లను నియమకం చేసినట్లు ఆదివారం తెలిపారు. జేఏసీలో మహముత్తారం మండలంలోని మహముత్తారం మండల కారోబార్ ఎండి. పసియుద్దీన్, యామాన్ పల్లి కారోబర్ శ్రీనివాస్, నిమ్మగూడెం కారోబార్ రజనీకాంత్, పుల్యాల రజనీకాంత్, శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుగా నిమ్మగూడెం కారోబార్ పుణ్యాల రజనీకాంత్ ను అదేవిధంగా సోషల్ మీడియా గా ఎన్నుకున్నట్లు తెలిపారు కార్యక్రమంలో స్వామి సేవ నాయక్ సాగర్ రాజు ఆయా గ్రామాలకు సంబంధించిన కారబర్లు పాల్గొన్నట్లు తెలిపారు.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల హామీ ఎప్పుడు నెరవేరుస్తారు

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

*కొత్తగూడెం టౌన్, జూలై 13 - ప్రభాతవార్త:*



జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి కట్టుబడి వెంటనే నెరవేర్చాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకంగా కొనసాగిందని గుర్తు చేశారు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర గడిచినా ఇంతవరకూ ఆఊసే ఎత్తడం లేదని, ఇది సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. ప్రభుత్వానికీ ప్రజలకూ మధ్య వారిధిగా పని చేస్తూ వృత్తి పరంగా అనేక ఒడి దుడుకులు ఎదుర్కొంటున్న విలేఖరులు జీత, భత్యాలు లేక కుటుంబాలకు విద్యా, వైద్యం అందించలేక ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల లోపు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోతే వాళ్ళ సత్తా చూపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని, లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. కొత్తగూడెం పట్టణంలో గతంలో జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలాలను వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చెనిగరపు నిరంజన్ కుమార్, అల్లకొండ శరత్, వినయ్, పూణెం మురళి, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ నాయకులపై బీజేపీ, సంఘ్ పరివార్ దాడులను ఖండించాలి

**- దాడికి యత్నించిన బీజేవైఎం దుండగులను అరెస్ట్ చేయాలి**

*కొత్తగూడెం టౌన్, జూలై 13 - ప్రభాతవార్త:*

హైద్రాబాద్ నాగోల్, బండ్లగూడ లోని నవ చేతన విజ్ఞాన కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ శిక్షణా తరగతుల సందర్భంగా పాలస్తీనా పై ఇజ్రాయెల్, అమెరికా చేస్తున్న మారణకాండను ఆపాలని డిమాండ్ చేస్తూ నవ చేతన విజ్ఞాన కేంద్రం రోడ్డు ముందు నిరసన కార్యక్రమం చేపడితే, దుష్ట బీజేపీ దాని అనుబంధ సంఘం అయిన బీజేవైఎం దుండగులు అక్రమంగా, దుర్మార్గంగా ఏఐఎస్ఎఫ్ నాయకులను నిరసన చేయకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికమని, ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకున్న సంఘ్ పరివార్ దుండగులను అరెస్ట్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి వర్క అజిత్ డిమాండ్ చేశారు. బీజేవైఎం దుండగులు దాడిని నిరసిస్తూ ఆదివారం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్లకార్డులు తో నిరసన తలిపారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ బీజేపీ దాని అనుబంధ సంఘాలు నీచ పన్నాగాలకు తెరలేపారని ధ్వజమెత్తారు. ప్రపంచ శాంతిని కోరుకునే కమ్యూనిస్టు పార్టీ సంఘాలపై విషాన్ని వెదజల్లి ఇబ్బందులకు గురిచేయాలని, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని అమలుచేయాలనే నీచ సంస్కృతికి ఆజ్యం పోస్తున్నదని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన చేసే హక్కును అడ్డుకోవడం బీజేపీ అజెండానా అని వారు ప్రశ్నించారు. దాడులకు పాల్పడితే తాము చూస్తూ ఊరుకునేది లేదని, తాము కూడా ప్రతి దాడులకు పాల్పడే ధైర్యం ఉందని, కానీ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు గుర్తొస్తున్నాయని, అందుకే సంయమనం పాటిస్తున్నామని వారు అన్నారు. దాడికి యత్నించిన బీజేవైఎం నేతలను గుర్తించి పోలీసులు తక్షణమే అరెస్ట్ చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్ జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్ నాయకులు నవీన్ ప్రవీణ్ సంతోష్ అవినాష్ వెంకటేష్ మహేష్ మధు తదితరులు పాల్గొన్నారు.

## బాబుక్యాంప్ పోచమ్మ తల్లి అమ్మవారికి వెండి కిరీటం బహుకరణ

*రుద్రంపూర్, జూలై 13 - ప్రభాతవార్త:*

భక్తులు తమ భక్తిని, నమ్మకాన్ని, కృతజ్ఞతను వ్యక్తం చేయడానికి అమ్మవారికి కిరీటాన్ని బహుమతిగా సమర్పిస్తారు. ఈ కిరీటం సాధారణంగా వెండితో చేయబడి, విలువైన రాళ్లతో అలంకరించబడి ఉంటుంది అలాంటి కిరీటాన్ని సమర్పించిన బాబుక్యాంప్ కు చెందిన భక్తుడు రాజలపూడి సాంబమూర్తి సింగరేణి లో ఏరియా స్టోర్స్ నందు ఫిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఆయన ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తూ ఉంటారు. ఆయన మొదటిగా పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడిలో అమ్మవారికి కూడా కిరీటం సమర్పించుకున్నారు, కాగా ఇది రెండో కిరీటం బాబుక్యాంప్ పోచమ్మ తల్లి కి సమర్పించుకున్నారు, ఈ వెండి కిరీటం సుమారు 500గ్రాముల కిరీటాన్ని బహూకరించరూ. దీని విలువ 60వేల రూపాయలు ఉంటుంది అని గుడి కమిటీ వారు తెలిపారు ఇలా ఆయన తమ భక్తిని వివిధ రూపాల్లో వ్యక్తపరుస్తూ అమ్మవారికి కిరీటాలను సమర్పిస్తుంటారు. ఈ కార్యక్రమం లో వారి కుటుంబ సభ్యులు రాజులపూడి సుభారాణి, శ్రీషిత, నాగసాయి ప్రాధ్యుత , బేబీ సరోజ, నాగేంద్ర, శ్యామల, శ్రీనిజి, సాయి, సూర్యప్రకాష్, కూసాన నరేందర్, వేముల నరేష్, చీకట్ల చంద్రయ్యా, సదమోహన్, కమల్, గుండు మల్లికార్జున్, తాతిదారులు పాల్గొన్నారు.

## రేగాను పరామర్శించిన టియుడబ్ల్యూజే ఐజేయు బృందం

*కొత్తగూడెం టౌన్, జూలై 13 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాతృమూర్తి రేగా నర్సమ్మ ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో టియుడబ్ల్యూజే ఐ జే యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేతలు రేగా కాంతారావును ఆదివారం నాడు కరకగూడెం వారి స్వగృహంలో పరామర్శించారు. పరామర్శించిన వారిలో అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏర్పుల సుధాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు వంగూరి నాగేశ్వరరావు, మణుగూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిండిగ వెంకట్, బిఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కర్నే మురళి, ఐజేయు నాయకులు నాగేందర్ లు పాల్గొన్నారు.

# సాగునీటి కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం



*బీబీనగర్, జూలై 13 ప్రభాతవార్త:*

సాగునీటి కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తున్నదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ లు అన్నారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఇరిగేషన్ అధికారులతో కలిసి పునాది గాని కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బునాదిగాని, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువల మరమ్మత్తుల పనులకు రూ.500 కోట్ల నిధులు ప్రభుత్వాన్ని నుండి మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికే దక్కుతుందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కాల్వల మరమ్మతు పనులు పూర్తి కావడానికి రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బొమ్మ గోని ప్రతిభ బస్వయ్య గౌడ్, మక్త అనంతారం గ్రామ శాఖ అధ్యక్షులు జంగయ్య, వెంకటేష్, మహేందర్, ఎం.డి మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

*భువనగిరి, జూలై 13 ప్రభాతవార్త:*



మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర డ్రైనేజ్ సమస్యలపై బీజేపీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బ్రహ్మంగారి గుడి నుండి సీతానగర్ కు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న డ్రైనేజ్ పనులు నెలరోజులుగా ఆలస్యం కావడంతో, అక్కడి విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే 40 రోజులుగా పనులు నిలిచిపోయినప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, యంజాల నర్సింహారావు, బెల్లంకొండ ఉపేందర్, పట్నం శ్రీశైలం, పట్నం వేణు, మల్ల రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, కార్యదర్శి కొలిచెలిమి మల్లికార్జున్, మంగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు

*బీబీనగర్, జూలై 13 ప్రభాతవార్త:*



మండలంలోని నెమరగొముల, జియాపల్లి గ్రామాలలో ఆదివారం తెలంగాణ ప్రజల ఆత్మీయ పండుగగా, ఆధ్యాత్మికతతో పాటు సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. బోనాల పండుగలో పోతరాజులు, ఘటాల ఊరేగింపు, తెలంగాణ డప్పు వాయిద్యాల మధ్య నిర్వహించారు. ఆషాడ మాసంలో జరిగే బోనాల పండుగ లో భాగంగా సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి బోనాల పండుగ రోజుననే ఈ రెండు గ్రామాల్లో బోనాల ఉత్సవాలు జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా స్టోన్స్ క్రషర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలిచెల్మే శ్యామ్, మన్నే బాలరాజు, మన్నె రాజేశ్వర్, ఆముదాల పాండు తదితరులు పాల్గొన్నారు

# ఆసరా పెన్షన్ల పెంపు కోసం మహాగర్జన

*: ఆత్మకూరు(ఎం), జూలై 13 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల ప్రకారం దివ్యాంగుల పెన్షన్, ఆసరా పెన్షన్ దారుల కోసం ప్రభుత్వం హామీ ఇచ్చిన పెన్షన్ పెంపును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, వచ్చే ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో మహా గర్జన పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ వెల్లడించారు. మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఆసరా పెన్షన్ దారుల పోరాట సమితి సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంను నాయకులు దండు గోపాల్, జానకిల అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, విహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి లోడి ధనుంజయ్య గౌడ్ లు పాల్గొని మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు అన్ని రకాలైన ఆసరా పెన్షన్ లను పెంచాలని డిమాండ్ చేస్తూ, జూలై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన ఛలో పెన్షన్ దారుల జిల్లా సన్నాహక గర్జనకు పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ తెలుగు రాష్ట్రాల్లో పెన్షన్ లు పెరగడం వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాటాల ఫలితమేనని, వికలాంగులను ఇంటి వాళ్లే భారంగా భావించి దూరం పెట్టిన వారికి భరోసాగా నేను ఉంటా అని మంద కృష్ణ మాదిగ పెన్షన్ పెరగాలని పోరాటం చేసిన గొప్పనేతని, పెన్షన్ లను పెంచాలని ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మానవతా కోణంలో ఆసరాలేని వారికి అండగా నిలవాలని అన్నారు. అనంతరం నూతనంగా విహెచ్ పిఎస్ వృద్ధుల, వితంతువుల ఆసరా పెన్షన్ దారుల పోరాట సమితి నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పిఎస్ ఆసరా పెన్షన్ దారుల సంఘం నాయకులు దండు యాదగిరి ముదిరాజ్, సంగి యాదమ్మ, ఏనుగు సత్తి రెడ్డి, కోడిత్యాల జనార్దన్ గుప్త, ఏలూరి సిద్దిరాములు, ఏనూగు లక్ష్మా రెడ్డి, వస్తుపుల సోమయ్య మాదిగ, జమ్ముల నర్సిరెడ్డి, మద్దికుంట గోపాల్, తాడూరి సాయిలు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మందుల లింగ స్వామి మాదిగ, మేడి రామ్ లక్ష్మణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.






# పోగొట్టుకున్న సెల్ఫోన్లను బాధితులకు అప్పగించిన సిఐ మచ్చ శివకుమార్



*జులై 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

ఖ:సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకొగా అట్టి సెల్ ఫోన్ లను గుర్తించి వారి యజమానులకు శనివారం అప్పగించడం జరిగినది అని హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్ ఫోన్లు పోటుకున్నట్లయితే వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు.

# ఎఐఎఇఎఫ్ జిల్లా కార్యవర్గ ఎన్నిక

*గూడూరు, జూలై 13, ప్రభాతవార్త*



ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎఐఎఇఎఫ్) మహబ రాబాబాద్ జిల్లా కమిటీ నూతన కార్యవర్గ ఎన్నికను ఆదివారం గూడూరులో నిర్వహించారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయిలబోయిన వీరయ్య నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా కమిటీ అధ్యక్షుడిగా మూతి వీరభద్రయ్య, ఉపాధ్యక్షులుగా మాడే రామకృష్ణ, ఐలబోయిన భాగ్యమ్మ, రేగ పాపయ్య, ప్రధాన కార్యదర్శిగా ఈసం రమేష్, కోషాధికారిగా ముయ్యబోయిన వెంకన్న, సాంస్కృతిక కార్యదర్శిగా గట్టి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా జబ్బ వీరస్వామి, మల్లెల శ్రీను, సుంచ రమేష్, మోకాళ్ల వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా చింత స్వప్న, పొడుగు ముత్తమ్మ, పడిగ శ్రీను, బూర్క సత్యం, మడప రజిత, పెనక అనూష, పూణెం లక్ష్మీనారాయణలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల నిర్వహణ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెనక ప్రభాకర్, కోషాధికారి బత్తుల శ్రీనివాస్, కార్యదర్శి వాసం నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకే ప్రభుత్వ ఇండ్లివ్వాలి

*గూడూరు, జూలై 13, ప్రభాతవార్త*

ప్రభుత్వం మంజూరు చేస్తున్న గృహాలు అర్హులైన నిరుపేదలకే కేటాయించాలి తప్ప కాంగ్రెస్‌పార్టీ నాయకులు చెప్పినవారికి కాదని బిజెపి నాయకులు అభ్యంతరం వ్యక్తం చేసారు. గూడూరులో ఆదివారం వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం పిఎం ఆవాస్‌యోజన పథకం కింద రాష్ట్రానికి కేటాయిస్తున్న ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లుగా పేరుమార్చి పేదలకు తామే ఇండ్లు ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. అదికూడా అర్హులైన నిరుపేదలకు కాకుండా అధికారపార్టీ అండదండలతో డబ్బున్న వారికి కేటాయిస్తున్నారని, కొన్ని చోట్ల కాంగ్రెస్ కార్యకర్తలకే ఇస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు, ఎమ్మెల్యేలు పేదల పక్షాన నిలబడి వారికే ఇండ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు రాంబాబు, చెల్పూరి వెంకన్న, ఆర్ వెంకటేశ్వర్లు, నాగరాజు, మల్లయ్య, లక్ష్మణ్, అయిలయ్య పాల్గొన్నారు.

# ములుగు వార్త

# మేడారంలో పోటెత్తిన భక్తులు

**ఆదిదేవతలకు ముందుగానే మొక్కులు,**

**అడవిలో చెట్లకిందనె వంటా వార్పు,**

**ఆదివారం ఆటవిడుపుగా తర లి భక్తులు,**

**మినిమేడారాన్ని తలపించిన భక్తులు,**

*మేడారంప్రభాతవార్త (జూన్ 13)*



భక్తులకు కొంగుబంగారమైన మేడారంలో భక్తులు ఆదివారం పోటెత్తారు. పొరుగురాష్టాల నుంచి భక్తులు వాహనాలలో తరలివచ్చారు. జాతర ప్రాంతమంతా భక్తులకు కిక్కిరిసిపోయింది ఉదయం నుంచి మద్యాహ్నం దాక భక్తులు సమర్పించె మొక్కు బడులతె గద్దెలు ఊపిరాడకుండా భక్తులు నిండిపోయారు. గద్దెలముందు వివిద దుకాణాలు భక్తుల కొనుగోళ్లుతో ఉన్నాయి. భక్తుల కోర్కెలు తీర్చిన దేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం)తో భక్తులు బాజాబజంత్రీలతో గద్దెలకు తరలి వెల్లారు. గద్దెలపై కొలువులో ఉన్నపూజారులు సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు దేవతల దీవెలను అందించారు. గద్దెల ముందు నుంచి, ఐటిడి ఏ కార్యాలయం, చిలకలగుట్ట రోడ్డంతా భక్తులు, వాల్లవాహనాలతో నిండి పోయింది. జంపన్నవాగులో భక్తుల పుణ్య స్నానాలతో పులకరించింది, వాగులో నీళ్లుబాగా ప్రవహిస్తుంది. భక్తులు ఆనీళ్లలోమునిగి స్నానాలు ఆచరించారు. నల్లాలకింద స్నానాలు చేయవలసిన భక్తులు అధికారులు నల్లాలను ఏర్పాటుచేయలేదు, వాగులో నీళ్లప్రహిస్తుండటం మంచిసౌకర్యంగా ఉందని భక్తులు సంతోషం వ్యక్తంచేశారు. ఎండోమెంట్ అదికారులు జగదీష్,బాలకృష్ణ సంపత్ వీరన్న సేవలు అందించారు భక్తులు ఇబ్బందిపడకుండా గద్దెల ప్రాంగణం, గద్దెల ముందు సాలహారం కిందపారి శుద్దపనులు చేపట్టారు. భక్తులకు ఇబ్బంది లేకుండా, తొక్కిసలాట కలుగకుండా భక్తులును గద్దెలపై లేకుండా బయటకు పంపించారు. మహజాతర తేథీలను పూజారులు వెల్లడించారు, ఆ విషయం పత్రికలలో ,టీ వి లలో చూసిన వారంతా మేడారం వస్తున్నారు.

**మేడారం వైపుచూడని అదికారులు!!**

మేడారంవైపు అదికారులు మాత్రం కన్నెత్తిచూడటం లేదనె విమర్సలు వస్తున్నాయి. తాగునీరు, పారిశుద్యం ,విద్యుత్ సౌకర్యం ,,జంపన్నవాగులో నల్లాలు,, భక్తులరద్దీలేకుండా చర్యలు ఇవి ఖచ్చితంగా ఉండాలని మంత్రిసీతక్క అధికారులకు పదే,పదే ఆదేశిస్తున్నారు. కాని అధికారులు మేడారంలో చెప్పిన విషయాలను ఆచెవితొ విని ఈ చెవితో ఊరుదాటగానే వది లేస్తున్నారు. అధికారులే ఈవిదంగా వ్యవ హరించితె ఇంకా భక్తులకు సౌకర్యాల మాటగాలిలో వదిలేస్తున్నారనే విమర్సలు వస్తున్నాయి. ఒక్క ఎఅడొమెంట్ అధికారులు, సిబ్బంది సేవలు తప్ప మిగతా వాళ్ల మేడారం సందర్సించిన దాఖలాలు లేవంటున్నారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై చల్లా రాజు**

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చల్లా రాజు అన్నారు. మండలంలోని అన్ని ప్రథమ చికిత్స నిర్వహకులతో ఆదివారం స్థానిక ఎస్సై చల్లా రాజు సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశంలో ఎస్సై చల్లా రాజు పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ అనుమానస్పందంగా ఉన్న వ్యక్తులు వైద్యం కొరకు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని, గుర్తు తెలియని వ్యక్తులకు ఎలాంటి పరిస్థితుల్లో వైద్య చికిత్స చేయవద్దని, అలాగే చికిత్స నిమిత్తం పేద ప్రజల నుండి అధిక ఫీజులు వసూలు చేయవద్దని, ఎవరైనా అపరిచిత వ్యక్తులు వైద్యం కోసం మీ వద్దకు వస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చాకే వైద్యం చేయాలని, పేదల నుంచి వైద్యం కొరకు అధిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు.

## సీతక్క కృషితొనె పోచాపురం లొ ఆసుపత్రి,,,!!

**అడవిబిడ్డలకు మెరుగైన వైద్యం,**

**ఈ ఆసుపత్రివైద్యమె ఆరోగ్యంగా ఉన్నం,**

**కంటైనర్ ఆసుపత్రి ఏర్పాటై ఏడాది వార్సికోత్సవం,**

**సీతక్కపేరున కేకు కట్ చేసిన పోచాపురం ప్రజలు, డాక్టర్**

*మేడారం ప్రభాతవార్త జూలై 13*

అడవిలో ఉంటున్న పోచాపురం గిరిజనులకు కంటైనర్ ఆసుపత్రి నెలకొల్పారు. మంత్రిసీతక్క కృషితోనె ఈ ఆరోగ్యకేంద్రం ఏడాదికిందట ఏర్పాటు చేశారని తెలిపారు. తాడ్వాయిమండలంలోని నార్లాపురం ఏరియాపరిదిలోని పోచాపురం ఆసుపత్రిని ఏర్పాటు చేయడం మా పోచాపురం ప్రజల అదృష్టమని తెలిపారు. ఆదివారంరోజున వైద్యులు పవన్ కేకు కట్ చేశారు, స్వీట్లుపంపిణి చేశారు. ఏడాదివార్సికోత్సవం జరుపుతున్నట్లు తెలిపారు. ఈ ఆసుపత్రి లేకపోతె రకరకాల వ్యాదులతో బాధపడే వాల్లమన్నారు, ఎక్కవైతె అడవిలోనె మరణించేదన్నారు. ఇప్పుడు అందరం ఆరోగ్యంతొ ఉంటున్నామని తెలిపారు. జిల్లావైద్యులు అలెం అప్పయ్య ఆద్వర్యంలో వైద్యసేవలు అందాయన్నారు పోచాపురం, బొల్లెపెల్లి, అల్లిగూడెం, నర్సాపురం, బందాల, ఈగ్రామాలలో గిరిజనులకు వైద్యం దీనితోనె అందుతుందన్నారు. మంత్రిసీతక్క రుణం తీర్చుకోలేనిదని గిరిజనులు తెలిపారు, ఈకంటైనర్ ఆసుపత్రి నెలకొల్పడం మాకెంతొ మేలుజరిగిందన్నారు. ప్రాణాలను కాపాడిందన్నారు ఈకార్యక్రమంలో సూఫర్ వైజర్ బాలు,పార్మసిస్టు వెంకట్, ఆరోగ్యకార్యకర్త సీతారామరాజు, ఏ ఎన్ ఎం కృష్ణవేణి, ఆశావర్కర్లు, సులోచన, పుష్పలత, శ్యామల, గ్రామస్తులు పాల్గొన్నారు.



## డి39 కాల్వ ద్వారా ఉదయ సముద్రం రిజర్వాయర్ నుండి సాగు నీటి విడుదల

**ఇరిగేషన్ ఏఈ అలీం, వర్క్ ఇన్స్పెక్టర్ మంజుల వెల్లడి**



**నల్గొండ రూరల్ మండలం జూలై 13, ప్రభాతవార్త:** నల్గొండ, తిప్పర్తి మండలాల్లో వరి, ఇతరత్రా పంటల సాగుకు ఉదయ సముద్రం రిజర్వాయర్ డీ39 కాలువ ద్వార ఇరిగేషన్ ఏఈ హాలీం, వర్క్ ఇన్స్పెక్టర్ మంజుల ఆదివారం స్థానిక రైతులతో కలిసి సాగునీటి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డి39 కాల్వ కింద వ్యవసాయ సాగు చేస్తున్న రైతులు అభ్యర్థన మేరకు రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు వరి, ఇతరత్రా పంటల సాగుకు ఆలస్యం అవ్వడంతో మంత్రి ఆదేశాల మేరకు సాగు నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఖాజీ రామారం మాజీ సర్పంచ్ షేక్ షబ్బీర్ బాబా మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు, రైతు రాజ్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, వారికి ఎల్లవేళలా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటూ వారిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందనపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు పెద్ది గోవర్ధన్, తిప్పర్తి మండల కాంగ్రెస్ నాయకులు పాశం జనార్ధన్ రెడ్డి, రైతులు దూదిమెట్ల ఆంజనేయులు, సుంకరి ఎల్లయ్య, చింత లింగయ్య, దండంపల్లి సైదులు, కొప్పుల నరసింహా, గోలి కృష్ణ, బొడ్డుపల్లి రాజేష్, చింత రవి, కస్పరాజు రవి, వలిశెట్టి శ్రీను, పలు గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే రేవంత్ సంకల్పం చారిత్రాత్మకం

*హాలియా, ప్రభాతవార్త, జూలై 13:*



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే రేవంత్ సంకల్పం చారిత్రాత్మకం మని టేక్ ఎ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన నివాసం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ లకి స్థానిక సంస్థ ఎన్నికల లో 42 శాతం అమలుకు తెలంగాణ పంచాయతీ చట్టం 2018 సెక్షన్ 243దీ (6) ఆర్డినేన్స్ ద్వారా సవరణ చేసిరిజర్వేషన్స్ అమలు చేయాలని కసరత్తు చేయడం అభినందించదగ్గ విషయమని రిజర్వేషన్స్ అమలులో కోర్టులో ఏమైనా న్యాయపరమైన సమస్యలు ఎదురైతే ఎదుర్కొనాడానికి అన్ని పార్టీలు సహకరించి బీసీ ల అభివృద్ధి కి సహకరించాలని కోరారు. ఈ నెల 21 నుండి జరగనున్న పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్స్ బిల్లును ఆమోదించి తీరిశ ప్రభుత్వం బీసీల పట్ల తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అదే విధంగా బీసీ ల 42 శాతం రిజర్వేషన్ అంశాన్ని 9శ్రీ షెడ్యూల్ లో చేర్చి ఆమోదించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం లో పొందుపరిచిన అంశం జనాభా ధమాషాల రిజర్వేషన్స్ అమలుకు తెలంగాణ లో బీసీ జనాభా 56 శాతం పై చిలుకు కావున కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న డిమాండ్ న్యాయపరమైనది అని తెలియజేశారు.

## ఘనంగా గోరింటాకు పండగ మహోత్సవం

*చొప్పదండి ప్రభాతవార్త,*

ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు పండగ మహోత్సవాన్ని మహిళలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా వారు ఆటపాటలతో ఉత్సవాలను నిర్వహించుకొని పలువురికి సన్మానాలు చేశారు ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన జ్ఞాన సరస్వతి సేవాదళ్ బృంద నాయకురాలు దండే రమాదేవి ని ఘనంగా సన్మానించారు. కరీంనగర్ పట్టణంలోని మహిళలు ఆషాడ మాసం ను పురస్కరించుకొని గోరింటాకు పండుగ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భీమనాతిని శారదా తెలుగు వెలుగు సాహితీ వేదిక కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శాంతిగోరింటాకు పండగ మహోత్సవం గురించి చాలా అద్భుతంగా వివరించారు మహిళలందరూ కలిసికట్టుగా ఉండి ఈ పండగను ఎంతో వైభవోపేతంగా జరుపుకోవడం జరిగినది ఈ సందర్భంగా చొప్పదండి నుండి శ్రీ జ్ఞాన సరస్వతి సేవాదళ్ నిర్వాహకురాలు దండే రమాదేవి తోపాటు అందరిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరూ ఆటపాటలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు

# ఇందిరమ్మ ఇండ్లపై అడ్డువస్తే పుట్టగతులు ఉండవు

**ఆందోళనకు దిగిన నార్లాపురం ప్రజలు, ఇందిరమ్మ ఇండ్లువస్తె బడేనాగ జ్యోతికికుట్ర ఎందుకో? పేదలకు ప్రభుత్వం ఇండ్లుఇస్తె కుట్రలు, కుతంత్రాలె, సీతక్కపై ఆరోపిస్తె ప్రజల తిరుగుబాటు తప్పదు, నార్లాపురంలో దర్నాకు దిగిన ప్రజలు, కాంగ్రేసు నాయకులు**

*మేడారం ప్రభాతవార్త (జూలై 13)*





నార్లపూర్ గ్రామ ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు వస్తే ఇంత కక్ష య్ ఎందుకు నాగజ్యోతి. గ్రామ అభివృద్ధికి అడ్డుపడితె బాగుండదని ప్రజలు కాంగ్రేసు నాయకులు హెచ్చరించారు. మండలంలోని నార్లాపురంలో ఆదివారం దర్నాకు దిగారు ఈసందర్భంగా మాట్లాడు తూ మంత్రీ సీతక్క గారి మీద చేస్తున్న విమర్శలు ఆపి ఇందిరమ్మ ఇండ్ల పై కలెక్టర్ గారికి ఇచ్చిన ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు , గ్రామ ప్రజలు... గత పదేండ్ల బీ ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నార్లాపూర్ గ్రామానికి ఎన్ని డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇచ్చారో చెప్పాలన్నారుబడే నాగ జ్యోతి జెడ్పీ వైస్ చైర్మన్ గా , జెడ్పీ చైర్మన్ గా పదవులలో ఉండి ములుగు జిల్లాకే కాదు , మా నార్లాపూర్ గ్రామానికి ఏం చేశారో , చెప్పాని డిమాండ్ చేశారు ఏ కుటుంబానికి అండగా ఉన్నారో చెప్పాలన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా గ్రామానికి 30 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి. ఇంకా మరో 10 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తరని మంత్రీ సీతక్క మాట ఇచ్చారు. బడే నాగ జ్యోతి వచ్చిన ఇందిరమ్మ ఇళ్ల ను రిజక్ట్ చెయ్యాలని చూస్తున్నారు, మీరు మా గ్రామాన్ని అభివృద్ధి చేయకున్నా పర్వాలేదు కానీ , జరగబోయే గ్రామ అభివృద్ధికి అడ్డుపడకండన్నారు. బడే నాగ జ్యోతి రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క పై ఆరోపణలు చేయడం పద్ధతి కాదన్నారు ఆదివారం ఈరోజున తాడ్వాయి మండలం , నార్లపూర్ గ్రామంలో మంత్రి సీతక్క పై బడే నాగ జ్యోతి చేస్తున్న అసత్య ఆరోపణలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గత సంవత్సరం వరదలు వచ్చినప్పుడు కూడా కనీసం మా ఊరికి వచ్చి ఏ కుటుంబాన్ని కూడ పరామర్శించిన సందర్భం లేదు , గత కొన్ని రోజులుగా మంత్రీ సీతక్క ని విమర్శించడం పనిగా పెట్టుకొని అసత్య ఆరోపణలు చేస్తూ చిల్లర రాజకీయాలు చేయడం మంచి పద్దతి కాదు అనీ అన్నారు. సీతక్క మాకు ఏ కష్టం మచ్చిన అండగా ఉంటుందని, కరోనా సమయంలో మరియు వరదలు వచ్చినప్పుడు స్వచ్ఛంద సంస్థల ఆద్వర్యంలో మాకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారన్నారు. కనీసం బడే నాగ జ్యోతి మా గ్రామానికి తట్టెడు మట్టి కూడ పొయ్యలేదని దుయ్యబట్టారు. . కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్చుకోలేక అసత్య ఆరోపనలు చేస్తూ చిల్లర రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు , గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు సంజీవ రెడ్డి , మాజీ ఎంపిపి ఎనగంటి రామయ్య , మొక్క దుర్గయ్య , ఎనగంటి నరేష్ , బొజ్జ అరుణ్ , మడకం శోభన్ , మాజీ ఉపసర్పంచ్ తొలం సమ్మయ్య , తోలెం కుష్ణ , కల్వల సమ్మయ్య , ఆకుల సమ్మయ్య , జీడి రాజు , కారెంగుల రాంబాబు , నునావత్ శ్రీను , పస్తం నర్సయ్య , మహిళా నాయకురాలు బుర్రి అరుణ , ఎనగంటి రజిత , మంచీకట్ల రాజమ్మ , నూనవత్ అనుష , కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫింఛన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్

**దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్స**

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

పద్మశ్రీ అవార్డు గ్రహీత భారతదేశ పీడిత వర్గాల దిక్సూచి మాన్యులు మందకృష్ణ మాదిగన్న ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇన్చార్జ్ చాతాల్ల రమేష్ సూచనల మేరకు మేరకు మండలంలోని నల్లకుంట గ్రామంలోని వెలిసోజు ప్రేమ్ సాగర్ గత నాలుగు నెలలుగా రక్తహీనత కండరాల క్షీ ణతతో బాధపడుతూ మంచానికే పరిమితం బాధాకరమని ఎమ్మార్పీఎస్ జాతీయ నేత దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్య బాధాకరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాన్ని పరామర్శించి నెమలి నర్సయ్య మాట్లాడుతూ.. ఈ దేశంలో ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో అన్ని కులాలలో, మతాలలో ఉన్నటువంటి వికలాంగులకు పెన్షన్ హెచ్చింపు పోరాటం చేసి నేడు నాలుగు వేల రూపాయలు పొందుతున్న వికలాంగులకు పెన్షన్ హెచ్చింపు పై భారత కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీద వికలాంగులతో యుద్ధానికి సిద్ధం చేస్తున్న వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆవేదన అనుసరించి నేడు నల్లకుంట గ్రామంలో అత్యంత పేదరికంలో కడు వడ్రంగి కుటుంబంలో జన్మించిన ప్రేమ్ సాగర్ కుటుంబాన్ని అన్ని రాజకీయ పార్టీల మేధావులు సందర్శించి ఆర్థికంగా సహకరిస్తూనే



ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధితో పాటు, ప్రతి నెల పెన్షన్ అందించే విధంగా ఆ కుటుంబానికి అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వచ్చే నెల ఆగస్టు మాసంలో జరగబోవు రక్తహీనత కండరాల క్షి ణత, వ్యాధిగస్థులకు లకు పెన్షన్ తో వికలాంగులకు పెన్షన్ హెచ్చింపు పై జరగబోవు యుద్ధంలో తెలంగాణలో అన్ని వర్గాల మహాజన బిడ్డలైన పేదలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు కడపాక శ్యామ్, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు మునిగాల రాజు గౌడ్, విశ్వకర్మ హక్కుల పోరాట నాయకులు వెలిశోజు శ్రీరామ్, రమణాచారి, నమిండ్ల కుమారస్వామి, వడ్రంగి హక్కుల పోరాట మహిళ విభాగ నాయకురాలు లతక్క తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త

## ఐఐటి పట్టా పొందిన సాయి సంతోష్

*నడిగూడెం, జూలై 13, ప్రభాతవార్త:*



నడిగూడెం గ్రామానికి చెందిన బుస్సా సాయి సంతోష్ ఐఐటి గౌహతిలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఆదివారం పట్టా పొందారు. స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు బుస్సా మహేష్, సులోచనల కుమారుడు సాయి సంతోష్ ప్రాథమిక విద్యాభ్యాసం ఇదే పాఠశాలలో పూర్తిచేసి 10 ఇంటర్, శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో పూర్తి చేశారు. ఐఐటి గౌహతిలో కంప్యూటర్ సైన్స్ లో సీటు సాధించి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని కాన్వకేషన్ లో పట్టా పొందారు. సాయి సంతోష్ ను కుటుంబ సభ్యులు స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు.

## బీసీల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

*నడిగూడెం, జూలై 13, ప్రభాతవార్త:*

బీసీల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష ్యమని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వము బీసీలకు ఇచ్చిన హామీ ని నిలుపుకుందన్నారు. 42!! రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్లో ఆమోదించటం హర్షించదగ్గ విషయం అన్నారు. 42!! రిజర్వేషన్లు అమలు చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వము పేర్కొనడము సంతోషదాయకమన్నారు. రాజకీయ పదవులను చేపట్టేందుకు బీసీలకు మంచి అవకాశం అన్నారు. ఎంతోకాలంగా రిజర్వేషన్ల కోసం ఆందోళనలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేస్తూ ఐక్యతతో రిజర్వే షన్లను బీసీలు సాధించుకున్నారన్నారు. బీసీల సంక్షేమానికి ప్రభుత్వము ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

*నడిగూడెం, జూలై 13, ప్రభాతవార్త:*

ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని జిల్లా డివైఎఫ్ఐ అధ్యక్షుడు కాసాని కిషోర్ కోరారు. మూడు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో టీసీలు, మెమోలు తదితర సర్టిఫికెట్లు తీసుకోవాలంటే యాజమాన్యాలు ఫీజు చెల్లించాలని అంటున్నారని తెలిపారు. మూడు సంవత్సరాలు డిగ్రీ పూర్తి చేసి ఫీజు రియంబర్స్మెంట్ వర్తిస్తుందని ఆశించిన విద్యార్థులకు నిరాశ ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం ఇవ్వకపోతే విద్యార్థులు కళాశాల యాజమాన్యానికి చెల్లించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో కూడా మూడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో నిరక్ష ్యల్లి చేయటము విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తుందన్నారు. వెంటనే ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని కిషోర్ డిమాండ్ చేశారు.

## కొనసాగుతున్న అడ్మిషన్ల ప్రక్రియ

*నడిగూడెం, జూలై 13, ప్రభాతవార్త:*

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం రెగ్యులర్, వృత్తి విద్యా కోర్సుల్లో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. ఈనెల 31 వరకు అడ్మిషన్లు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో ప్రధాన ఆచార్యులు, లెక్చరర్లు ప్రచారం కొనసాగిస్తున్నారు. ఇప్పటికే జిల్లాలోని ఎనిమిది ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 1500 అడ్మిషన్లు అయినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. అడ్మిషన్లు పెంచేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని జిల్లా స్థాయి అధికారులు ఆదేశించడంతో లెక్చరర్లు ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. గ్రామాల్లో తిరుగుతూ విద్యార్థులు, తల్లిదండ్రులను కలుస్తున్నారు. కరపత్రాలను అందజేసి కాలేజీల్లో అమలు చేస్తున్న కోర్సులు, సాధిస్తున్న ఫలితాలు తదితర అంశాలను కరపత్రాలు పేర్కొని ప్రచారం చేస్తున్నారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరాలని కోరుతున్నారు. ఈ కోర్సుల్లో చేరితే ఉపాధి అవకాశాలు కలుగుతాయని విద్యార్థులకు వివరిస్తున్నారు. వృత్తి విద్య కోర్సులతో ప్రయోజనము కలుగుతున్నందున వినియోగించుకోవాలన్నారు.

# ఆర్‌ఏ సిల్క్ పట్టుపరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి..



## సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాదు రోడ్డుకు గల ఆర్ఏ సిల్క్ పరిశ్రమలో పట్టుపురుగుల నుండి వచ్చిన వ్యర్థ పదార్థాలను హైదరాబాద్ రోడ్డుకు గల ఖాళీస్థలంలో పారబోయడం వలన అట్టి వ్యర్థ పదార్థాలనుండి వెదజల్లే దుర్గంధం చుట్టుపక్కల ఉన్న పెట్రోల్‌పంపు అల్యూమినియం పరిశ్రమ నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ పనుల కార్మికులకు ఆ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు గత రెండు రోజులుగా దుర్గంధం వెదజల్లుతూ ఊపిరాడక అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆరోపిస్తూ ఆర్య సిల్క్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజున హైదరాబాదు రోడ్డుకు గల ఆర్ఏ సిల్క్ పట్టు పరిశ్రమ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో పట్టుపురుగుల నుండి వచ్చిన వ్యర్థ పదార్థాలను ఖాళీస్థలంలో వేయడంతో అట్టి వ్యర్థ పదార్థాలను పారబోసిన ప్రాంతాన్ని సిఐటియు జిల్లా బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ మాట్లాడుతూ ఆర్ఏ సిల్క్ పట్టు పరిశ్రమ నుండి వచ్చే వ్యర్థ పదార్థాలను దూర ప్రాంతానికి తరలించాల్సిన ఉండగా అలా చేయకుండా హైదరాబాద్ రోడ్డు నేషనల్ హైవే పక్కనే ఖాళీ స్థలంలో వేయడంతో ప్రాంతంలో ఉన్నటువంటి పెట్రోల్‌పంపు అల్యూమినియం షాపులతోపాటు ప్రధాన రహదారి నుండి వెళ్లే ప్రయాణికులకు దుర్గంధం విడుదలతో ఊపిరాడక ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. ఈ విషయాన్ని ఆర్ఏ సిల్క్ పట్టు పరిశ్రమ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లినా యాజమాన్యం నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆరోపించారు. గత మూడు రోజులుగా దుర్గంధంతో చేపలలో పనిచేస్తున్న కార్మికులకు పెట్రోల్‌పంపు కార్మికులకు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం పనులు చేస్తున్న వరుస కార్మికులకు అనారోగ్యమై ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా వెంటనే దుర్గంధం రాకుండా పట్టు పరిశ్రమ యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకొని దుర్గంధాన్ని నివారించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి అన్న బోయిన రాజు, జిల్లా కమిటీ సభ్యులు బూడిద ప్రశాంత్, నాయకులు గంగరబోయిన మల్లేష్, రాజ్, ఉదయ్, నరసింహ, అనిల్, ఇమ్రాన్, కిరణ్, మధు, ప్రదీప్, రాజు, సందీప్, రాము, భాస్కర్, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షంకోసం పూజలు.. బతుకమ్మ ఆటలు.. జలాభిషేకాలు





బచ్చన్నపేట, జూలై 13 (ప్రభాతవార్త) :

వరుణ దేవుడు కరుణ చూపి వానలు సకాలంలో పడేలా దీవించాలని వేడుకుంటూ ఆదివారం గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవుళ్లకు జలాభిషేకం చేసి, కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. సీజన్ దాటిపోతున్నా వాన దేవుడు కరుణించి వానలు కురిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని కులాలకు చెందిన మహిళలు బిందెలను పూజించి నీళ్ల తీసుకుని వెల్లి గ్రామదుర్గమ్మ, పెద్దమ్మ, మాతమ్మ, ఆంజనేయస్వామి ఆలయాల్లో మొక్కులు చెల్లించారు. సీజన్ దాటిపోతున్నా వానదేవుడు కరుణించి వానలు కురిపించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. అన్ని కులాలకు చెందిన మహిళలు బిందెలను పూజించి నీళ్ల తీసుకుని వెళ్లి గ్రామ దుర్గమ్మ, పెద్దమ్మ, మాతమ్మ, ఆంజనేయస్వామి ఆలయాల్లో జలాభిషేకం చేశారు. అనంతరం పాఠశాలలో మహిళలంతా కూడి బతుకమ్మ ఆటలు ఆడారు. వానలు పడాలని పాటలు పాడారు. గ్రామంలోని చిన్నారులు కప్పతల్లి ఆడుకుంటూ ఇంటింటికి తిరిగి కప్పతల్లికి నీళ్ల పోయించుకున్నారు. గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు మసూద్ కప్పతల్లికి నీళ్లుపోసి వానదేవుడు మా గ్రామంపై కరుణ చూపాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. కార్యక్రమంలో గ్రామంలోని ఆయా పార్టీలకు చెందిన నాయకుల కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# బొమ్మకూర్ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

రఘునాథపల్లి, జూలై 13 (ప్రభాతవార్త) :



బొమ్మకూరు రిజర్వాయర్ నుండి తక్షణమే నీరువిడుదల చేసి రైతులను ఆదుకోవాలని బీజేపీ సీనియర్ నాయకులు కావటి ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలో రైతుసమస్యల మీద బిజెపి మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కావటి ముత్యాలు మాట్లాడుతూ రెండునెలల కాలంపోయి రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, నారు మడులు కూడా పారే పరిస్థితి లేదని, మొక్కదశలో ఉన్న పత్తిచేనులు ఎండిపోతున్నాయని, తక్షణమే బొమ్మకూర్ రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసి రఘునాథపల్లి మండలంలోని అన్నిగ్రామాల చెరువులు నింపి రైతులకు సాగునీరు అందించాలని, అదేవిధంగా గతంలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆ నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని, మండలంలో అసంపూర్తిగా ఉన్న కాల్వల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి అన్నదాతలను ఆదుకోవాలని రైతులు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లగూరి ప్రభాకర్, విజయభాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తిరుమల ప్రసాద్, దామోదర్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రంజిత్ యాదవ్, తుమ్మలపల్లి సోమేశ్వర్, మండల ఉపాధ్యక్షులు వసంత్, కిసాన్ మోర్చా మండలఅధ్యక్షులు మహేష్, యువమోర్చ జిల్లా కార్యదర్శి బొల్లా అఖిల్, బూత్ అధ్యక్షులు రవికుమార్, రాఘవేందర్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



# ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా..

బచ్చన్నపేట, జూలై 13 (ప్రభాతవార్త) :



బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, మండల సర్పంచులఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త సుంకె నగేష్ మృతదేహానికి బచ్చన్నపేట మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఒక కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరనిలోటు అని అన్నారు. వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి ఆర్థిక సహాయంగా రూ.5వేలు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, మండల ఉపాధ్యక్షుడు ఎండి.జావేద్, కోనేటి స్వామి, షబ్బీర్, ముసిని రాజు, జలంధర్, ఇంద్రారెడ్డి, నాగరాజు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపల్లి కాలనీలో నీటి సమస్యతీర్చిన విష్ణువర్ధన్‌గౌడ్

చిల్పూర్, జూలై 13 (ప్రభాతవార్త) :



చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలోని శ్రీరామ్‌పల్లి కాలనీలో ఉన్న నీటిసమస్యను జనగామ జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) చైర్మన్ హైదరాబాద్‌లో ఉండగా పోగాకుల విష్ణువర్ధన్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించి, తన సొంతగ్రామంలో నీటిసమస్య ఉందని తెలిసి 24గంటల లోపే వారి కుటుంబ సభ్యులతో కలిసి తన స్వంతఖర్చుతో కాలనీలో నూతనబోరు వేయించి కాలనీలో నీటిసమస్యను తీర్చారు. ఈసందర్భంగా పోలబోయిన నరేష్, బైరి సత్యనారాయణ, మోతె మహేష్, కరుణాకర్ రెడ్డి, రొడ్డ సాంబయ్య, పిట్టల సంపత్, పోలబోయిన వెంకటరాజం, పిట్టల రాకేష్, మోతె ఉపేందర్, ఉడుత వేణు, కాలనీవాసులు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన రాధారెడ్డి

బచ్చన్నపేట, జూలై 13 (ప్రభాతవార్త) :



జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని హైదరాబాదులో తన నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా బీఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు, పిఎసిఎస్ వైస్ చైర్‌పర్సన్ మద్దికుంట రాధారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా రాధారెడ్డితోపాటు కుటుంబ సభ్యులు ఉన్నారు.

# అహంబావం వీడి ఐక్యతతో పనిచేయాలి

## -కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కందకట్ల నరహరి



**సంగెం, జులై 13, ప్రభాతవార్త**

అహంభావం వీడి ఐక్యతతో పనిచేయాలని సంగెం మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కందకట్ల నరహరి సూచించారు. త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టిని కేంద్రీకరించన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి సర్పంచ్, ఎంపిటిసి స్థానాల్లో గెలుపే ధ్యేయంగా గ్రామ స్థాయిలో నుండి ప్రతి ఆదివారం కాంగ్రెస్ పార్టీ వార్డు, బూత్ స్థాయిలో నుండి ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే మండల పరిధిలోని తీగరాజుపల్లి గ్రామంలో ఆదివారం రోజున గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందికొండ వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం రంగరాజు సన్ని ఇంటి ఆవరణంలో నిర్వహించారు. ఈ సమావేశానికి కన్వీనర్ కందకట్ల నరహరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోని కొంత మంది ముఖ్య నాయకుల్లో అహం భావం సంతరించుకుందని స్థాయిని మించి అహంకార భావనలతో మాట్లాడటం పార్టీకి ప్రమాదకరమని ఇలాంటి బావాలను మానుకోవాలని ఆయన హితువు చెప్పారు. పార్టీలో పదువులు అనేవి ముఖ్యం కావని పార్టీ తమకు ఇచ్చిన పదవికి గౌరవం దక్కాలంటే సామాన్య కార్యకర్తలతో పాటు ముఖ్య సీనియర్ నాయకులను గౌరవించడం నేర్చుకోవాలని తమకు పదవి ఇచ్చింది పార్టీ బలోపేతానికే మాత్రమే తప్పా పార్టీలోని కార్యకర్తలను, నాయకులను కించపరిచే విధంగా మాట్లాడటం సరికాదన్నారు. పార్టీలోని ముఖ్య సీనియర్ నాయకులను గౌరవించడం ముఖ్యమని వారి సూచనలు, సలహాలను పాటించి పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు పోవాలని పార్టీలో క్రమశిక్షణను అలవర్చుకున్నప్పుడే వర్గ విభేదాలకు తావు లేకుండా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఉద్ఘాటించారు. వార్డు స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులతో సహా బలగమంతా కలిసి సమైఖ్యతతో ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వారికి వివరించారు. బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొడుతూ గత వారి ప్రభుత్వంలో అవినీతి మోసాలను ఎండకట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి అమలు చేసేందుకు తీసుకున్న నిర్ణయము సహసోపేతమైనదని కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్త శుద్దిని చాటుకుందని 42 శాతం రిజర్వేషన్‌ను స్వాగతిస్తూ సంగెం మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తూ ఘనంగా సంబురాలను జరుపుకోవాలని ఆయన తెలిపారు. అవినీతి మోసాలను ఎండకడుతూ స్థానిక సంస్థల్లో విజయకేతనం ఎగురవేయాలని ఆయన అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకుంటున్న లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ తాజా సర్పంచ్ కరుజుగుత్త రమాగోపాల్, ఎనుమాముల డైరెక్టర్ అచ్చ నాగరాజు, కాపులకనపర్తి సొసైటి డైరెక్టర్ సోలగూడి భాస్కర్, కరుగుత్త గోపాల్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇటుకాల రాములు, సంగెం మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి.పాష, మండల మాజీ కిసాన్ సెల్ అధ్యక్షుడు నాంపెల్లి రాంబాబు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా నాగమురళి, మాజీ సర్పంచ్ మైనాల చంద్రయ్య, నాయకులు ఇటుకాల సుమన్, రంగరాజు అశోక్, మైనాల రవీందర్, రావుల వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా ఇంచార్జి కందికొండ సన్ని, గజ్జల బాబు, రంగరాజు బిక్షపతి, కీర్తి శ్రీనివాస్, గోదెల ఈశ్వర్, బుట్టి కుమారస్వామి, రావుల వెంకటేశ్వర్లు, తదితర మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# మీసేవ కేంద్ర ఆపరేటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ మచ్చ శివకుమార్

**జులై 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మీ సేవ కేంద్రాల ఆపరేటర్లను అందరిని పిలిపించి హనుమకొండ పోలీస్ వారు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. సందర్భంగా సిఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ సరైన ధ్రువపత్రాలు లేకుండా ఎవరైనా సర్టిఫికెట్ల కొరకు అప్లై చేస్తే వారికి సర్టిఫికెట్ జారీ చేయకూడదని, ఎవరైనా అక్రమంగా కావాలని నకిలీ సర్టిఫికెట్లు జారీ చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.మీసేవ కేంద్రాలను తనిఖీ చేసిన వారిలో హనుమకొండ పోలీస్ ఎస్ఐ లు సతీష్, కిషోర్, పరశురాం లు ఉన్నారు.



# ప్రజల చైతన్యంతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

## రాజకీయ వ్యవస్థలో మార్పుతోనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగుపడుతుంది ప్రొఫెసర్ హరగోపాల్




**జూలై 13, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :**

గత పాలకుల విధానాల వల్ల విద్య, వైద్యం లాంటి మౌలిక రంగాలు నాశనమయ్యాయని, ప్రజల రాజకీయ చైతన్యంతో, రాజకీయ పార్టీల స్వభావంలో మార్పుతోనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగుపడి సమగ్రాభివృద్ధి జరుగుతుందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. అప్పుల ఊబిలో తెలంగాణ ప్రభుత్వం కారణాలు పరిష్కారాలు అనే అంశంపై హనుమకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హోటల్ లో తెలంగాణ ఉద్యమకారుల వేదిక, ఫోరం ఫర్ బెటర్ వరంగల్ సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వంలో రాష్ట్రానికి నాయకత్వం వహించిన కెసిఆర్ మేధావుల సూచనలను పట్టించుకున్న పాపాన పోలేదని, కెసిఆర్ ఎవరి మాట వినలేదని, నేటి పాలకులు మేధావుల సూచనలను విన్నప్పటి వాటి అమలుపై నిరక్ష ్యం వహిస్తున్నారని అన్నారు. ఆర్థిక శాస్త్రంలో విశ్లేషణలు, సూచనలు ఉంటాయని, రాజకీయ శాస్త్రంలో, రాజకీయాల్లో పరిష్కారాలుంటాయని అన్నారు. తెలంగాణలో పరిష్కారం చూపాల్సిన రాజకీయాలే సమస్యగా మారిన దుస్థితి నెలకొందని అన్నారు. రాజకీయాలకు, ఉపయోగకరమైన నిర్ణయాలకు ప్రజలు కేంద్రంగా ఉంటారని అలాంటి ప్రజల నుండి విలువైన సూచనలు, సలహాలు తీసుకొని పాలకులు అభివృద్ధి ప్రణాళికలు రచించి అమలు పరచాలని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కోసం నయా ఉదారవాద విధానాల్లో మార్పులు చేయాల్సిన అవసరముందని అన్నారు. విలువలు, ప్రజల అభివృద్ధి లేని రంగాల్లో అభివృద్ధి జరగడం వల్ల సమగ్ర అభివృద్ధి జరగడం లేదని, గత పాలకుల విధానాల వల్ల విద్య, వైద్య, వ్యవసాయ, ఉపాధి రంగాలు కుదేలయ్యాయని, ఆరోగ్యశ్రీ వల్ల ప్రభుత్వ ఆసుపత్రులు, ఫీజు రీఎంబర్స్మెంట్ వల్ల ప్రభుత్వ విద్య నాశనమయిందని అన్నారు. సామాన్య ప్రజలు వాస్తవ స్థితిగతులను అర్థం చేసుకునే స్థితిలో లేరని, ప్రభుత్వ విద్య, వైద్యం వల్ల మేలు జరగదనే బలమైన భావన ప్రజల్లో నెలకొన్నదని అన్నారు. పాలకులు, వ్యాపారులు కలిసి ప్రజలను ఇలాంటి దుస్థితికి నెట్టారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక రంగం బాగుపడాలంటే రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలని, విలువలతో కూడిన రాజకీయాలు నిర్మితం కావాలని అన్నారు. పౌర సమాజం నిశబ్దంగా ఉంటే ప్రజాస్వామ్యానికి ప్రమాదమని, ప్రజల చైతన్యంతోనే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగలమని అన్నారు. ఉన్నత విద్య, విశ్వవిద్యాలయాలు బాగుపడే పాలన కోసం ప్రజలు చైతన్యంతో ముందుకు సాగాల్సిన అవసరముందని అన్నారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ మాట్లాడుతూ అన్ని రకాలుగా ఆగమైన వర్గాలకు న్యాయం జరిగే కొరకు ఏర్పడిన తెలంగాణలో దొరల పాలనలో మరింత ఆగమైందని, మానవాభివృద్ధితో కూడిన ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచించి అమలుపరచాలని, ఆర్థిక రంగాన్ని బాగుపరచే నూతన అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో మేధావులను, ఆర్థిక నిపుణులను, ఉద్యమకారులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగుపడడానికి ప్రజల నుండి వారి విలువైన సూచనలను తీసుకోవడానికి రాష్ట్రమంతా సదస్సులను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, ప్రొఫెసర్లు డి నర్సింహారెడ్డి, ఆర్ వి రమణమూర్తి, సదానందం, ఫోరమ్ ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షులు పుల్లూరు సుధాకర్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలకర శ్రీనివాస్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్ మోహన్ రావు లు మాట్లాడుతూ అప్పులు చేయని దేశం ఉండదని, అభివృద్ధి నమూనాలో అప్పులు సహజమని, వారసత్వంగా వచ్చిన అప్పుల నమూనాలో భాగంగానే కొత్తగా ఏర్పడిన తెలంగాణలో నయా ఉదారవాద ఆర్థిక విధానాల వల్ల ఆగమైందని అన్నారు. 1995 లో చంద్రబాబు నాయుడు ప్రారంభించిన నయా ఉదారవాద ఆర్థిక విధామాలను ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రాజశేఖర్ రెడ్డి కాలంలో కూడా కొనసాగించడమే కాకుండా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ పాలనలో అన్ని తానై ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చారని, రాష్ట్ర వృద్ధి రేటును పెంచినప్పటికీ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేశారని అన్నారు. 40 మిలియన్ టన్నుల వరి ఉత్పత్తి నుండి 170 మిలియన్ టన్నుల ఉత్పత్తికి పెంచిందని, రాష్ట్ర అవసరాలకు మించి ఉత్పత్తిని ఏమి చేయాలో అర్థం కానీ స్థితిలో నేటి తెలంగాణ ఉందన్నారు. పెద్ద ప్రాజెక్టుల నుండి, చిన్న నీటిపారుదల అభివృధి, 24 గంటల ఉచిత కరెంటు కల్పన అంతా వరి ధాన్యం ఉత్పత్తి కోసమే జరిగింది. వరి సాగుకు యాడాదికి 50 వేల కోట్లు బడ్జెట్ లో కేటాయిస్తుంది. 68 వేల కోట్ల వరి ఉత్పత్తికి 50 వేల కోట్ల ఖర్చు వల్ల తెలంగాణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని అన్నారు. ఈ స్థితినే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాల్సిన దుస్థితి కొనసాగుతుందని తద్వారా మిగతా రంగాలన్నీ కుదేలై రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నానాటికి దెబ్బతింటుందని అన్నారు. ఆర్థిక సహాయం అవసరం లేని పెద్ద రైతులకు పంట సహాయం చేయడం వల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. ప్రత్యామ్నాయ వ్యవసాయ అభివృద్ధిని, ఉన్నత విద్య అభివృద్ధిని పట్టించుకోవాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని అన్నారు.ఈ సదస్సు అతిథులకు వీరమల్ల బాబురావు స్వాగతం పలుకగా మల్లారెడ్డి, సంపత్ రెడ్డి, సుశీల, చాపర్తి కుమార్ గాడ్గే, డాక్టర్ ప్రవీణ్ కుమార్, బుసిగొండ ఓంకార్, వల్లాల జగన్ గౌడ్, సంఘాని మల్లేశ్వర్, కొంగ వీరాస్వామి, మేకల కేదారి యాదవ్, నలిగింటి చంద్రమోళి, లంకా పాపిరెడ్డి, బొమ్మినేని పాపిరెడ్డి, పల్లవు సమ్మయ్య, న్యాయవాదులు విలాసాగరం సురేందర్ గౌడ్, ఎగ్గడి సుందర్ రామ్, జన్ను పద్మ, బండి మొగిలి, జె జె స్వామి, వివిధ సంఘాల నాయకులు పెండ్లి అశోక్ బాబు, మంద వీరస్వామి, పరశరాములు, తిరుపతి, బట్టి శ్యామ్ యాదవ్, దిడ్డి ధనలక్ష్మి ్మ, సద్గుణ, సురేఖ, స్వరూప, గోధుమల కుమారస్వామి, కొంగర జగన్, సాంబలక్ష్మీ ్మ, సూరం నిరంజన్, కూరపాటి భార్గవి, సద్గుణ, రౌతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదోళ్ల సొంత ఇంటి కల నెరవేర్చేందుకే ఇందిరమ్మ ఇల్లు

## మార్నింగ్ వాక్ లో పురోగతి పై ప్రభుత్వ విప్ అయిలయ్య సమీక్ష

*యాదగిరిగుట్ట జూలై 13 ప్రభాతవార్త*

పేదోళ్ల సొంత ఇంటి కల నెరవేర్చేందుకే ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం అందజేసిందని, విడతలవారీగా అర్హులందరికీ ఇళ్ల నిర్మాణాలు జరుగుతాయని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో మార్నింగ్ వాక్ లో భాగంగా ఆదివారం ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పర్యటించారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పురోగతిని, వార్డుల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా కాలనిలో క్షేత్ర స్థాయిలో



పర్యటి0చారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ఇంతవరకు జరిగాయా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు, త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే వెంటనే బిల్లులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావలసిన ఇసుక పట్ల అధికారులు కొర్రీలు పెట్టకుండా అనుమతి ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో



ఎవరికి ఇల్లు రాలేదని ఈ ప్రభుత్వంలో ప్రతి అర్హునికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని మొదటి విడతగా ఆలేరు నియోజకవర్గంలో 3500 ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు. ప్రజాప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు.

# లష్కర్ బోనాల ఎఫెక్ట్.

## యాదగిరిగుట్ట పై మామూలుగా భక్త జనం



*....యాదగిరిగుట్ట, జూలై 13 ప్రభాత వార్త*

పంచనారసింహులు కొలువై ఉన్న యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో అదివారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి ఆదివారం సెలవుదినం కావడంతో శ్రీలక్ష్మీ ్మ నరసింహ స్వామి దర్శనార్థం పెరగాల్సిన భక్తుల రద్దీ సికింద్రాబాద్ లో బోనాల కారణంగా భక్తులు తగ్గుముఖం పట్టారు. ధర్మ దర్శనం గంటన్నర సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనం గంట సమయం పట్టింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ ్మ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఈఓ వెంకట్రావ్, ఇతర అధికారులు భక్తులకు ఇబ్బందులు కలుగ కుండా చర్యలు చేపట్టారు.

# అతి ముఖ్యమైన శాఖపై అలసత్వం

## రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడని, లక్ష్యాలు నెరవేర్చని వర్షపాతం నమోదు సెంటర్లు.....

*రాజాపేట, జూలై 13 ప్రభాతవార్త*

ముఖ్యంగా రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా అవసరమైన వర్షపాతం నమోదు నామమాత్రం కేంద్రాలు, సిబ్బంది ఖాళీల కారణంగా ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర లేకపోతున్నాయి. ప్రధానంగా వర్షాలు పడిన సమయంలో వర్షాకాలంలో వర్షపాతం నమోదు వివరాలను తెలియజేయడంలో పట్టింపు లేని తనం ఉండడంతో రైతులు ప్రజలు తీసుకుంటున్న నిర్ణయాలతో నష్టాలు పడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం ఆటోమేటిక్ ఎంట్రీ సెంటర్లు 28 ఉండగా, 17 వర్షపాతం నమోదు మాన్యువల్ కేంద్రాలు ఉన్నాయి. వీటిని నిర్వహించేందుకు ఆయా గ్రామాలలో ఎంపీ ఎస్వోలు ఉండగా యాదగిరిగుట్ట తుర్కపల్లి మండలాలలో ఖాళీగా ఉన్నాయి. ప్రతి మండలంలో వర్షపాతం నమోదు కోసం ఒక ఎంపీఎస్ అధికారి ఉండాలి జిల్లాలోని 17 మండలాల్లో 15 మంది ఉన్నారు ఆటోమేటిక్ వర్షపాతం నమోదు బాధ్యత అంతా సిపిఓ కార్యాలయ అధికారులదే కాగా ఒక టెక్నీషియన్ మరమ్మతుల నిర్వహణ ఇతర బాధ్యతలకు అప్పగించారు. కాదా సిబ్బంది కొరతతో వర్షపాతం నమోదులో కొంత జాప్యం సమస్యలు తలెత్తుతున్నాయి.. ప్రతిత సిల్దర్ కార్యాలయం వద్ద మాన్యువల్ నమోదు కేంద్రాలు ఉండగా, ఆటోమేటిక్ మాన్యువల్ కేంద్రాలు భద్రత





లేకుండా పోయాయి. కోతులు పశువుల బెడద లాంటి సమస్యలతో పలుచోట్ల అక్కడకు రాకుండా పోయినట్లు తెలుస్తోంది. 17 మండలాలకు ఒకరే ఆటోమేటిక్ వర్షపాతం నమోదు టెక్నీషియన్ పనిచేస్తున్నారు. ఆటోమేటిక్ మిషన్ వల్ల వాళ్ళు సమస్యలు తలెత్తుతున్నట్లు కనిపిస్తుండగా మరో టెక్నీషియన్ ఏర్పాటు అవసరముంది. అతి ముఖ్యమైన వర్షపాతం నమోదు కేంద్రాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



# పాల చైర్మన్ పోసుకుండా మధుకు సన్మానం

*రాజపేట జూలై 13 ప్రభాతవా ర్త*

రాజాపేట మండలం రేణికుంట గ్రామస్తులు యాదగిరిగుట్ట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం బీర్ల ఐలయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలు నిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రేణికుంట పాల సంఘం చైర్మన్ పోసుగోండ మధు ని ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు, ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా రెండు చెక్ డ్యామ్ లను ఏర్పాటు చేయాలని, గ్రామంలో గల అర్హత కలిగిన లబ్ధిదారులకు మరొక 10 ఇందిరమ్మ మంజూరు చేయాలని కోరారు. గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం నేతన్నలు ఎమ్మెల్యే ని కలిసి జియో ట్యాగ్ సమస్య, కరెంటు సబ్సిడీ సమస్య, పద్మశాలి కులస్తులకు పెన్షన్ రుణమాఫీ సమస్యలు బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకు వచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి చొరవ చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, రేణుకుంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుల నగేష్ కుమార్, కోరే వీరయ్య, రేణికుంట పాల సంఘం చైర్మన్ పోసుగోండ మధు, డైరెక్టర్లు బుడిగే శ్రీను, రామ్మగళ్ళ బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగపురి భాస్కర్, బొడ్డుల చిన్న బాల్ నర్సయ్య, రావుల హరిబాబు, గొర్రె మల్లయ్య, నక్క మల్లయ్య, మొగులయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు బొడ్డుల బిక్షపతి, ఉపాధ్యక్షులు కొండ మనోహర్, ప్రధాన కార్యదర్శి బొడ్డుల స్వామి, కోశాధికారి కొండ అశోక్, ఆడెపు వెంకటేశం ,బొమ్మ జనార్ధన్, బొడ్డుల ఆదినారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ స్వామి వారి సేవలో ఏ. పి. మంత్రి పార్థ సారధి

*యాదగిరిగుట్ట, జూలై 13 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారిని ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్, ఐ అండ్ పి ఆర్ మంత్రి పార్థ సారధి కుటుంబ సమేతముగా దర్శించుకున్నారు. ఐఏఎస్ అధికారి, కార్యనిర్వహణాధికారి వెంకట్రావు ఆధ్వర్యములో దర్శన, ఆశీర్వచన ఏర్పాట్లు జరిగాయి. ఆలయంలో శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం సందర్భంగా స్వాగతం పలికిన ఆలయ అర్చకులు వేద ఆశీర్వచన మంటపంలో వేదాశీర్వచనం చేసిన వేద పండితులు తీర్థ ప్రసాదం అందజేశారు. స్వామి వారి చిత్రపటం, లడ్డు ప్రసాదం లను డి ఈ ఓ దోర్బల భాస్కర శర్మ అందించారు.

# నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ

*యాదగిరిగుట్ట జూలై 13 ప్రభాతవార్త*



లక్ష్మీ ్మనరసింహస్వామి వారి దేవస్థానం ఆధీనంలోని సంస్కృత విద్యాపీఠం లో విద్యను అభ్యసించే వారికి ఆదివారం నోటు పుస్తకాలు పెన్నులు ఇతర మెటీరియల్ ను అందజేశారు. ముడుంబై జానకిదేవి కుమారుడు వినయ్ కుమారచార్యులు, కుమార్తె కారంచేడు సుమన శ్రీహరి కుటుంబ సభ్యులు ఉప ప్రధానార్చకులు కొడకండ్ల మాధవాచార్యుల చేత గత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా పాఠశాల యందు విద్యార్థులకు పాఠ్య పుస్తకములు, నోట్ బుక్స్ పెన్నులు ప్రతి విద్యార్థికి ఒక సెట్టు చొప్పున 75 మంది విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సంస్కృత విద్యాపీఠం ప్రధానోపాధ్యాయురాలు ఎస్. జానకమ్మ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేయాలని వినతి.

*ఆలేరు జులై 13 ప్రభాతవార్త*



ఆలేరు మున్సిపల్ 6 వ వార్డు బహదూర్ పేట నుండి చిన్న కందుకూర్ కు వెళ్లే బీటీ రోడ్డు కు సీసీ రోడ్డు నిధులు మంజూరు చేయాలని బహదూర్ పేట అఖిలపక్షం నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, ప్రభుత్య విప్ బీర్ల అయిలయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ పది రోజులలో నిధులు కేటాయించి సిసి రోడ్ నిర్మాణం పనులు చేయిస్తానని, కృష్ణారెడ్డి నగర్ లో బతుకమ్మ ఘాట్ నిర్మాణం కు త్వరలోనే శంకుస్థాపన చేయిస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మాజి సర్పంచ్ కుళ్ళ నర్సింహులు, సిద్దిమల్లయ్య, కుళ్ళ సిద్దులు, సత్తయ్య, వట్టిపల్లి లక్ష్మణ్, వస్పరి స్వామి, పర్శి నరేష్, శివ కుమార్, సత్తయ్య, సంగి రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

*ఆలేరు జులై 13 ప్రభాతవార్త*



ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన కొరుటూరు నరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆమె కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య సహకారం తో అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలేటి బాలకిషన్,, గొర్రె కాపరుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు. జల్లి నరసింహులు , యూత్ నాయకులు జింకల భరత్ , వార్డు. జనరల్ సెక్రటరీ బింగి సత్యనారాయణ , చిమ్మి శివమల్లు, కొర్టూరి ఇస్తారి, కోరుటూరు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

నల్లబెల్లి, జులై 13, ప్రభాతవార్త

ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యా, ఉద్యోగ అవకాశాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. ఆదివారం నల్లబెల్లి మండల కేంద్రంలో సామల దేవేంద్ర అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని కేంద్ర ప్రభుత్వంలో ఆమోదింప చేసుకునే విధంగా బాధ్యత వహించి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. అసెంబ్లీలో చట్టం చేయగానే ఈ చట్టాన్ని వెంటనే గవర్నర్‌కి పంపించి తక్షణమే ప్రధానమంత్రి అపాయింట్మెంట్ తీసుకొని రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలకు అఖిలపక్ష పార్టీలను తీసుకొని ఢిల్లీకి వెళ్లి ఈ బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదింప చేయించుకొనే బాధ్యత తీసుకుంటానని




ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించాడన్నారు. అసెంబ్లీ సాక్షిగా చేసిన ఈ ప్రకటనలను పక్కనపెట్టి తెల్లవారే ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించి చేతులు దులుపుకొని ఎన్ని నెలలు కావస్తున్న బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సీరియస్‌గా ప్రయత్నం చేయలేదన్నారు. తీరా ఇప్పుడు క్యాబినెట్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించిందని ఈ తీర్మానం ప్రకారం గవర్నర్‌చే ఆర్డినెన్సులు ఇస్తామని చెప్పుతూనే మళ్లీ ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి మోదీకి విన్నవిస్తానని చెబుతున్నాడని, చట్టం చేసిన వెంటనే ప్రధానమంత్రి మోడి అపాయింట్మెంట్ తీసుకోకపోవడంలో మోడి ప్రభుత్వం మీదా ఒత్తిడి పెంచక పోవడానికి కారణం ఏమిటని రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామిని వెంటనే అమలు పరచవాలని వారు డిమాండ్ చేశారు. కొనకటి వీరమల్లు, నాగెల్లి శ్రీనివాస్, జక్కుల రవి, నరసింహస్వామి, బండి సదయ్య, పిట్టల రంజిత్, క్యాతం మొగిలి, ఉడుత ప్రభాకర్, క్యాతం శ్రీనివాస్, సద్దాం హుస్సేన్, నన్నె సాహెబ్, భూస కుమారస్వామి, భూస సదయ్య, గాజు, బిక్షపతి, కోల లింగయ్య మాటూరి హరీష్, సామల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## అమరుల స్మారక స్థూపాల ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలి

నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త



జులై 16న అమరుల స్మారక స్థూపాల ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు పోస్టర్ ఆవిష్కరించారు. విప్లవోద్యమంలో నిస్వార్థంగా ప్రజల కోసం ప్రాణాలర్పించిన ఎల్లన్న, రాయల చంద్రశేఖర్, గండి యాన్సల విప్లవ పోరాటాల స్ఫూర్తిని ఇల్లందు ప్రాంత ప్రజలు సింగరేణి మండలంలో ప్రజలు అండగా నిలిచి అన్న ఆశయాలను కొనసాగిస్తామని ఆయన అన్నారు. జులై 16న రాయల చంద్రశేఖర్ మొదటి వర్ధంతి సందర్భంగా ఇల్లందు పట్టణంలో స్మారక స్థూపాల ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సింగరబోయిన కట్టన్న, టియూసిఐ జిల్లా నాయకులు బానోతు జవహర్‌లాల్, పివైఎల్ డివిజన్ నాయకులు మనోహరచారి, శేఖర్, రాజేందర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ స్టేడియంలో ఫ్రెండ్లీ కబడ్డీ మ్యాచ్

నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త



జిల్లా యువజన క్రీడలను పట్టణంలోని మినీ స్టేడియంలో కోచ్ యాట రవికుమార్ ఆధ్వర్యంలో శివానీ పబ్లిక్ స్కూల్ మహేశ్వరం క్రీడాకారుల మధ్య ఫ్రెండ్లీ కబడ్డీ మ్యాచ్ ఆదివారం నిర్వహించారు. ఈ కబడ్డీ మ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ఎస్ఆర్ యూనివర్సిటీ డా.పుల్లూరిశ్రీనివాస్‌గౌడ్ పాల్గొని వారి చేతుల మీదుగా మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా యువజన, క్రీడల అధికారిని సత్యవాణి ఆధ్వర్యంలో మిని స్టేడియంలో నర్సంపేటలో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం కబడ్డీ రెగ్యులర్ క్రీడా శిక్షణ కొనసాగుతున్నాయని దానిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, నర్సంపేట సిటిజన్ క్లబ్ మెంబర్ కృష్ణమూర్తి, ఆడిటర్ దొడ్డ రమేష్, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు సదానందం, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ కోశాధికారి సంకినేని కృష్ణ, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గటిక రవి, రాపాక చంద్రమౌళి, వ్యాయామ విద్య, ఉపాధ్యాయులు ఉరుసుల శేఖర్‌యాదవ్, మురళి, స్టేడియం నర్సంపేట ఇంచార్జి రెగ్యులర్ కోచ్ సిరిపురపు మహేష్, కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

## బాలిక కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, జులై 13, ప్రభాతవార్త

మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన గోరంటల రమేష్ శ్రీలత దంపతుల కుమార్తె ప్లహరి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం బాలిక కుటుంబానికి సాహితి హైస్కూల్ 1998-99 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు స్నేహితురాలు కుటుంబాన్ని పరామర్శించి బాలిక కుటుంబానికి రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకొని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి మోహన్‌రావు, ఎండి.జమాల్, నల్ల మధూకర్, సుమన్, రాజు, సతీష్, రవి, దామోదర్, చందు తదితరులు పాల్గొన్నారు.



## మొద్దు సదానందం మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త



ఎంసిపిఐ(యు) సీనియర్ నాయకుడు మొద్దు సదానందం మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఆదివారం ఆయన పార్థీవ దేహాన్ని సందర్శించి ఎర్రటి వస్త్రాని ఆయన మృతదేహంపై కప్పి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదానందం సుదీర్ఘ కాలం ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారని పేద ప్రజలను సమీకరించి భూ పోరాటాలు నడపడంలో కీలక పాత్ర పోషించారని తన వ్యక్తిగత జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రజల కోసం పరితపించాడన్నారు. ఓంకార్ నాయకత్వంలో నర్సంపేట ప్రాంతంలో ఉవ్వెత్తున లేచిన ప్రజా ఉద్యమాల్లో కామ్రేడ్ సదానందం చురుగ్గా పాల్గొన్నాడన్నారు. ఆయన ఆశయ సాధన కోసం తుదిశ్వాస వరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు నాగెల్లి కొమురయ్య, కన్నం వెంకన్న, వంగాలా రాగసుధ, కొత్తకొండ రాజమౌళి, ఎండి మాషుక్, కర్నె, సాంబయ్య, ఎల్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కోట శ్రీనివాసరావు మృతిపట్ల సంతాపం

చెన్నారావుపేట, జులై 13, ప్రభాతవార్త

విలక్షన నటుడు కోట శ్రీనివాసరావు మృతిపట్ల మండలంలోని లింగాపురం గ్రామంలో విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన అభిమానులు, గ్రామస్తులు కోట శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఆయన సినీరంగంలో చేసిన అమోఘమైన నటనతో పాటు సేవా కార్యక్రమాలు చేశాడని ఆయన కొనియాడారు. ఆయన మృతి చిత్రసీమకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చిక కుమారస్వామి, తాళ్లపెల్లి రఘు, ముదిగొండ కర్నాకర్, నమిండ్ల అగ్ని, ఒగుగంటి రమేష్, మాగల రాజ్‌కుమార్, ఎలుగోయ రవీందర్, రాయగిరి యాకయ్య, పసునూటి పరుషురాములు, చల్లబోయిన రాజు, ఇందూరి శంకర్, నిమ్మనబోయిన రాజు, కుమార్, సారంగం, నగేష్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



## హైడ్రాను మరిన్ని జిల్లాలకు విస్తరింప చేయాలి

నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త



హైడ్రాను తెలంగాణ ప్రజలకు మరిన్ని జిల్లాలకు విస్తరింప చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సంద్యాల వెంకట్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నాటి కాకతీయ రాజులు ఆనాటి పరిపాలన కనుగుణంగా ఎత్తైన కండలను గుట్టలను మలిచి గొల్ల కట్టు చెరువులుగా నిర్మాణం చేశారని కాకతీయ రాజులు ఆనాటి ఇంజనీరింగ్ విధానం రాతి కట్టడాలు గొలుసు కట్టడానికి 850 సంవత్సరాలు అయినా కూడా చెక్కు చెదరకుండా తెలంగాణ రాష్ట్రంలో రామప్ప పాకాల, ఇతర జిల్లాలో వారు నిర్మాణం చేసినటువంటి గొలుకట్టు చెరువులు ఇప్పటికీ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రైతులకు త్రాగునీరు సాగునీరు అందిస్తున్నామని వారి తర్వాత ఏర్పడుతున్నటువంటి ప్రభుత్వాలు బ్రిటిష్ పరిపాలన నైజాం పరిపాలనలో కూడా ప్రజల అవసరాల కోసం నిర్మాణం చేశారని ముఖ్యంగా కాకతీయుల నాటి నిర్మాణం చేసినటువంటి చెరువులే ఇప్పటి వరకు ప్రజలకు జీవనాధారమని వాటిని కొన్ని వందల సంవత్సరాలు కనుక రాష్ట్రం మొత్తం మీద నాటి చెరువుల్లో, కుంటల్లో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమైనాయని వాటి స్థానంలో నేటి ప్రభుత్వం హైడ్రా పేరుతో గొప్ప కార్యక్రమం చేపట్టిందని ఇట్టి కార్యక్రమాన్ని కొన్ని వర్గాలు దూరం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాయని హైడ్రా అనేది తెలంగాణకి తప్పనిసరి అవసరమని లేకుంటే నేటి పాలకులు నిర్మాణం చేసినటువంటి చెరువులు, కుంటలు ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమైనాయని వాటి స్థానంలో నేటి ప్రభుత్వం హైడ్రా పేరుతో గొప్ప కార్యక్రమం చేపట్టిందని ఇట్టి కార్యక్రమాన్ని కొన్ని వర్గాలు దూరం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాయని హైడ్రా అనేది తెలంగాణకి తప్పనిసరి అవసరమని లేకుంటే నేటి పాలకులు నిర్మాణం చేసినటువంటి చెరువులు, కుంటలు ప్రభుత్వ స్థలాలు కొన్ని వందల వేల ఎకరాలు అన్యాక్రాంతమైనాయని పై విషయాల గ్రామీణ ప్రాంతాల్లో కూడా విస్తరించి కుంటలు, చెరువుల, ప్రభుత్వ స్థలాలు పాఠశాల స్థలాలు స్మశానవాటికలు చెరువు ఆనుకొన్నటువంటి కాలి స్థలాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు.

# ప్రజాసమస్యలను గాలికి వదిలిన కేంద్ర ప్రభుత్వం

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి**

**తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు**

**రేగొండలో ఘనంగా సిపిఐ**

**జిల్లా మహాసభలు ప్రారంభం**

*రేగొండ జూలై 13 ప్రభాతవార్త :*



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాసమస్యలను గాలికి వదిలేసిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం రేగొండలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్ లో సిపిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాసభలో ఘనంగా ప్రారంభించారు. ఈ మహాసభకు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తొలుత అరుణ పతాకాన్ని తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించి అమరవీరుల స్థూపానికి అంజలి ఘటించారు. అనంతరం మహాసభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణ అభివృద్ధికి నిధుల కేటాయింపులో సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఎంపికైన బిజెపి పార్లమెంట్ సభ్యులు, మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులు తీసుకురావాలని, తెలంగాణ ప్రాంతానికి రావలసిన ప్రాజెక్టులు, పరిశ్రమలు సాధించాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకూ నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటినా వాటిని నియంత్రించడంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న నిరుద్యోగం, రూపాయి విలువ పతనంతో పతనమైన భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టకుండా కేంద్రం నిరక్ష్యంగా వహిస్తున్నదని అన్నారు. నిత్యావసరాల ధరల పెంపును అరికట్టకుండా బ్లాక్ మార్కెటింగ్ దారులకు వంత పాడుతున్నారని దుయ్యబట్టారు. హిందువులు, ముస్లింల పేరుతో ప్రజలను విడగొట్టేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను, సీబీఐ, ఈడీ వంటి రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నదని, మాట వినని ప్రతిపక్ష పార్టీ నాయకులపై వాటిని ఉసిగొల్పుతున్నారని అన్నారు. అలాగే బీజేపీ యేతర ప్రభుత్వాలపై గవర్నర్ ల వ్యవస్థతో పెత్తనం చెలాయించాలనే కుట్రను సుప్రీం కోర్టు ఇటీవల తప్పు పట్టిందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాసమస్యలను గాలికి వదిలి అధికార, విపక్ష పార్టీల నాయకులు సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలపై వారికి చిత్తశుద్ధి ఉంటే ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. నిరంతరం పేదల, బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడే కమ్యూనిస్టులుగా తాము ప్రజాసమస్యలపై ఉద్యమిస్తామని చెప్పారు. రానున్న రోజులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలుచేయాలని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ప్రతినిధుల సభకు కొరిమి సుగుణ, సొత్కు ప్రవీణ్, క్యాతరాజు సతీష్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ జిల్లా నివేదిక ప్రవేశపెట్టారు. జిల్లా నాయకులు మామిడాల సమ్మిరెడ్డి, పైళ్ల క్రాంతి కుమార్, పెరుమాండ్ల రాజయ్య, కుడుదల వెంకటేష్, రామ్ చందర్, సుధాకర్ రెడ్డి, గుంటి చంద్రమౌళి, మండల కార్యదర్శి పెంట రవి, నాయకులు నూకల చంద్రమౌళి, కోడారి భవాని, కురుకుల లలిత, మాటూరి భాగ్య, గొలి లావణ్య తదితరులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ కారోబార్ల జేపీసీ జిల్లా కమిటి అధ్యక్ష ,కార్యదర్శులుగా రాజావీరు ముష్క రమేష్

*రేగొండ,జూలై13 ప్రభాతవార్త :*



గ్రామపంచాయతీ కారోబార్ల జేపీసీ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా రాజా వీరు, ముష్క రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భూపాలపల్లి జిల్లా గ్రామ పంచాయతీ కారోబార్ల జెపిసి జిల్లా కమిటీని ఆదివారం రేగొండ మండల కేంద్రంలో కారోబార్లు సమావేశమై నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. గ్రామ పంచాయతీలలో అనునిత్యం సేవలు అందించే దిశగా పాటుపడేందుకు కరోబార్లు ఎంతో కృషి చేస్తున్న నేపథ్యంలో తమకు జేపీసీగా ఏర్పడి ఒక కమిటీ ఉండాలని నిర్ణయంతో సమావేశం ఏర్పాటు చేసుకొని నూతనంగా కార్యవర్గాన్ని నియమించుకున్నట్లు జిల్లా కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఎన్నికైన అనుగుణాలని రాజా వీరు, ముష్క రమేష్ లుపేర్కొన్నారు. ఈ మేరకు సమావేశమైన కారోబార్లు అందరి అభిప్రాయంతో నూతన జేపీసీ జిల్లా అధ్యక్షులుగా రాజావీరు, ఉపాధ్యక్షులుగా చిట్యాల శశి కుమార్, జాలిగపు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ముష్క రమేష్, సహాయ కార్యదర్శిగా పెండ్లి యుగంధర్, మేదర రమేష్, కోశాధికారిగా అంకం సదానందం, సహాయ కోశాధికారిగా కొత్తకొండ తిరుపతి, గౌరవ అధ్యక్షులుగా జెకె అబ్దుల్, వి రవీందర్, ఆర్గనైజర్ సెక్రెటరీగా దోమల శ్రీనివాస్ నూతన కమిటీలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జేపీసీ గ్రామపంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం కారోబార్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పిల్లి రవన్న, జొన్నకోటి వెంకటేష్, నాగరాజు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా కోశాధికారిగా వెల్దండి రాకేష్

*రేగొండ జూలై 13 ప్రభాతవార్త :*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ కోశాధికారిగా మండలంలోని రేపాక గ్రామానికి చెందిన వెల్దండి రాకేష్ ఎన్నికయ్యారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఎన్నికల్లో వెల్దండి రాకేష్ కోశాధికారిగా పోటీ చేశారు. కన్నం కుమార్ పై 110 పై చిలుకు ఓట్లతో వెల్దండి రాకేష్ గెలుపొందారు. ఈ సందర్భంగా కోశాధికారిగా ఎన్నికైన వెల్దండి రాకేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ఫోటోగ్రాఫర్స్ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఫోటోగ్రాఫర్స్ అభివృద్ధి, సంక్షేమం కోసం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. అనంతరం రేగొండ మండల కేంద్రంలో రేగొండ మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండల ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షులు జంబుల రఘు, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రాజేందర్ నాయక్ కోశాధికారి బండి కమలాకర్, జిల్లా ఫోటోగ్రాఫర్స్ నాయకులు శ్రీరాముల రాజేందర్, మొరే మొగిలి, మల్లె బోయిన స్వామి, చుక్క ప్రశాంత్ తది తరులు పాల్గొన్నారు.

## బిజెపి బూత్ కమిటీల నియామకం

*రేగొండ జూలై 13 ప్రభాతవార్త :*



మండలంలోని రేపాక గ్రామంలో బిజెపి బూత్ కమిటీని ఏకగ్రీవంగా నియమించినట్లు బిజెపి మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ తెలిపారు. సంస్థ గత లో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం, బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశీధర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెండపల్లి పాపయ్య ఆదేశాల మేరకు బూత్ కమిటీలను నియమించినట్లు మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండలంలోని రేపాక గ్రామంలో బిజెపి నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం బూతు నంబర్ 231 అధ్యక్షులుగా పగడాల మనోహర్, కార్యదర్శిగా పైడిపల్లి రవీందర్, బూతు నంబర్ 232 అధ్యక్షులుగా పొనుగంటి శ్రీనివాస్, కార్యదర్శిగా బండి రమేష్ లను ఏకగ్రీవంగా నియమించడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ఎర్రం సదాశివుడు, చావటి సంతోష్, మాజీ భూత అధ్యక్షులు రాజు, ప్రశాంత్, శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కారోబార్ల సంఘం జిల్లా కోశాధికారిగా కొత్తకొండ తిరుపతి

*రేగొండ జూలై 13 ప్రభాత వార్త :*



గ్రామపంచాయతీ కారోబార్ల సంఘం జిల్లా కోశాధికారిగా నారాయణపురం గ్రామానికి చెందిన కొత్తకొండ తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రేగొండ మండల కేంద్రంలో రాష్ట్ర నాయకులు పిల్లి రవన్న, జొన్నకోటి వెంకటేశ్, నాగరాజు, సురేందర్ ల ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కారోబార్ల సంఘం జేపీసీ ని ఏర్పాటు చేశారు. కాగా కొత్తకొండ తిరుపతిని కోశాధికారిగా నియమించారు. తన మీద నమ్మకంతో కోశాధికారిగా నియమించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు. కారోబార్ల సంక్షేమం కోసం తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కారోబార్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 108లో మహిళ ప్రసవం

*భూపాలపల్లి, జూలై13, ప్రభాతవార్త*



పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళను 108లో తరలిస్తున్న క్రమంలో నొప్పులు అధికం కావటంతో సిబ్బంది నార్మల్ డెలివరీ చేసి తల్లి బిడ్డను కాపాడటం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మల్హర్ మండలం నాచారం గ్రామానికి చెందిన కేతవేణి కేతక్క పురిటి నొప్పులు రావటంతో 108కి సమాచారం ఇచ్చారు. నాచారం నుండి భూపాలపల్లి జిల్లా ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో పురిటి నొప్పులు అధికం కావటంతో మార్గ మధ్యంలో అంబులెన్స్‌లోని టెక్నిషియన్ గమనించి కొంపల్లి తండా సమీపంలో రోడ్డు పక్కన ఆపి నార్మల్ డెలివరీ చేశారు. కేతక్కకు మగ బిడ్డకు జన్మనివ్వగా తల్లి బిడ్డ సురక్షితంగా ఉండగా వారి ఇద్దరిని తదనంతరం జిల్లా ఆసుపత్రికి తరలించారు. నార్మల్ డెలివరీ చేసినందున మెడికల్ టెక్నిషియన్ బొమ్మ హరిప్రసాద్, పైలట్ చేరి రవీందర్‌ను పలువురు అభినందించారు.

## గ్రామపంచాయతీ ఉద్యోగుల జేపీసీ కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి, జూలై13, ప్రభాతవార్త*



తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల జయశంకర్ భూపాలపల్లి జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా అధ్యక్షులుగా భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన కారోబార్ అనుసూరి రాజవీరును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా ఉపాధ్యక్షులుగా చిట్యాల శశికుమార్, జాలిగపు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా మూషిక రమేష్, సహాయ కార్యదర్శిగా యుగేందర్, రమేష్, కోశాధికారిగా అంకం సదానందం, సహాయ కోశాధికారిగా తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా దోమల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా అబ్దుల్ ముత్తలిక్, రవీందర్‌లను ఎన్నుకున్నారు. తన నియామకంకు సహకరించిన పంచాయతీ ఉద్యోగులకు అధ్యక్షులుగా ఎన్నికైన రాజవీరు దన్యవాదములు తెలిపారు. గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యల సాధనకు నిరంతరం కృషి చేస్తామని రాజవీరు ప్రకటించారు.

## కల్వకుంట్ల కవిత బీసీలకు క్షమాపణ చెప్పాలి

**బీసీ ప్రజా సంఘం రాష్ట్ర కన్వీనర్ బండారి దేవేందర్**

*రేగొండ జూలై 13 ప్రభాతవార్త :*



హైదరాబాదులోని క్యూ న్యూస్ ఆఫీస్ పై, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడికి పాల్పడిన వారికి సహకరించిన కల్వకుంట్ల కవిత వెంటనే బీసీలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర కన్వీనర్ డా. బండారి దేవేందర్ అన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై తెలంగాణ జాగృతికి చెందిన గుండాలు దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. కల్వకుంట్ల కుటుంబానికి మీడియా సంస్థలు, బహుజనుల పై దాడులు చేయడం అలవాటుగా మారిందని ఆరోపించారు. బీసీలకు 42!! రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ కల్పిస్తే కల్వకుంట్ల కవిత వేడుకలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. బీసీలకు కవితకు ఏం సంబంధం ఉందని అన్నారు. అసలు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ కల్పిస్తే కవిత ఏ హక్కుతోని వేడుకలు నిర్వహించారని తీన్మార్ మల్లన్న మాట్లాడితే కవిత అనుచరులు రౌడీలుగా దాడులు పాల్పడడం సిగ్గుచేట అని అన్నారు. దాడికి ప్రోత్సహించిన కల్వకుంట్ల కవితపై, దాడి చేసిన వారిపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్వకుంట్ల కవిత బేషరతుగా బీసీలకు క్షమాపణ చెప్పకపోతే వెంటనే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# ప్రతి పేదవాడికి భరోసా కాంగ్రెస్ పార్టీ

## ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు

## ఎస్టీ సెల్ రాష్ట్ర కో అడినేటర్

## గుగులోత్ వెంకట్ నాయక్

*మహబూబాబాద్ టౌన్13. ప్రభాత వార్త :*



మున్సిపాలిటీ పరిధిలో సుందరయ్య నగర్, 15వ వార్డ్ గుంనూర్ మున్సిపాలిటీ పరిది లో జరిగిన కార్యక్రమం లో ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు జారీ చేసేది ఇది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని ఈ రోజు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి గారికి స్థానిక పార్లమెంటు సభ్యులు పొరిక బలరాం నాయక్ గారికి , స్థానిక శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ గారికి ట్రైకా చైర్మన్ తేజవాత్ బెల్లయ్య నాయక్ గారికి పాలాభి షేకం చేయడం జరిగింది,వెంకట్ నాయక్ మాట్లాడుతూ రేషన్ పథకంలో తుంగతుర్తి నియోజవర్గంలో జరిగే కార్యక్రమంలో రేపు 3.58 లక్షల కొత్త రేషన్ కార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జారీ చేయానున్నారని, అన్నారు రేషన్ పథకంలో మరో మైలురాయికి చేరిందని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారాని జులై 14న కొత్తగా 3,58,187 రేషన్ కార్డులు జారీ చేయనున్నామని వెల్లడించారు. దీంతో మొత్తంగా ఇప్పటివరకు 15.53 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి గారు అన్నారని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతు భరోసా రైతు బీమా, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయలు, ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు, పండించిన వరి పంటకు 500 రూపాయలు బోనస్, భద్రాచలం రాములవారికి అభివృద్ధికి 34 కోట్లు, ఎస్సీ వర్గీకరణ, తెలంగాణలో కుల గణన, ఒక్కో నియోజకవర్గానికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల నిర్మాణం, ప్రతి పేదవాడికి సన్నబియ్యం, భూభారతి అమలు, బీసీలకు 42!!స్థానిక సంస్థలలో రిజర్వేషన్ అమలు జరుపుకోవడం జరిగింది. అని అన్నరు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 14వ వార్డ్ కన్సిలర్ పోతూ రాజు రాజు, కాంగ్రెస్ పార్టీ మహిళ ప్రధాన కార్యదర్శి చెన్నూరి విజయ లక్ష్మి ్మ, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముంజాల రాజేందర్ గౌడ్, ఓబిసి సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెన్నా సీతారాములు , ఓబీసీ సెల్ టౌన్ అధ్యక్షులు లింగాల వీరభద్ర గౌడ్, ఎస్టీ సెల్ టౌన్ అధ్యక్షులు తేజవాత్ శంకర్ నాయక్, , ఎస్కె యాకుబ్ పాషా మైనార్టీ సెల్ నాయకులు, ఎస్కె గఫూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొత్త యుగంధర్ రెడ్డి జిల్లా రైతు కూలీ సంఘం, అధ్యక్షుడు,, అల్లి దుర్గేష్, బోడ రాము కాంగ్రెస్ పార్టీ నాయకులు, బోడ సుందర్, ఆంగ్లి, దేవి,రాధా, హమ్మి, క్రాంతి,కమ్లి,సుక్కి, మంగ్లీ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వంశీ

*నర్సంపేట, జులై 13, ప్రవభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పట్టణానికి చెందిన పంబి వంశీకృష్ణ ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణన పట్టణ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మాధవరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాభోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని పార్టీ నిబంధనలకు కట్టుబడి ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా పార్టీ ఎదుగుదలకు తనవంతు కృషి చేస్తానని అన్నారు.

## చెన్నారావుపేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడి రాజినామా

*చెన్నారావుపేట, జులై 13, ప్రభాతవార్త*



చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్ తన పదవికి రాజీనామ చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిని పదవి నుండి తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ తాను పదవికి రాజీనామా చేశాడన్నారు. కష్టకాలంలో పార్టీని కాపాడుతూ ఎంతో కృషి చేశాడన్నారు. అలాంటి వ్యక్తిని పదవి నుండి తొలగించడం అన్యాయమన్నారు.పదవికి రాజీనామా చేసిన తాను పార్టీలోనే కొనసాగుతామన్నారు.

## కాంగ్రెస్ మండల సహాయ కార్యదర్శిగా వీరారెడ్డి

*చెన్నారావుపేట, జులై 13, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ చెన్నారావుపేట మండల సహాయ కార్యదర్శిగా మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన మల్లాడి వీరారెడ్డి ఎన్నికయ్యారు. కాగా పార్టీలో తనను గుర్తించి మండల స్థాయిలో బాధ్యతలు ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేసి సహకరించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా అందరిని సమన్వయం చేస్తూ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

## ప్రశాంతంగా అండర్‌మేనేజర్ పోస్టుల భర్తీ రాత పరీక్ష

*కొత్తగూడెం, జూలై 13 - ప్రభాతవార్త:*



సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న అండర్ మేనేజర్ (ఈ2 గ్రేడ్) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము సింగరేణి మహిళా డిగ్రీ. పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. అండర్ మేనేజర్ (ఈ2గ్రేడ్) 33 ఖాళీలకు గాను 234 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, 217 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం (ఈ అండ్ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు, జిఎం(పర్సనల్) ఆర్‌సి బెనెడిక్ట్ నికోలస్‌లు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్‌పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డు ద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం (ఈ అండ్ ఎం) విజిలెన్స్ కే.ప్రసాదరావు, జిఎం(పర్సనల్) ఆర్‌సి బెనెడిక్ట్ నికోలస్, డిజిఎం(పర్సనల్) పి.వేణుగోపాలరావు, పర్సనల్ మేనేజర్ కే. ప్రకాశ రావు, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, విజిలెన్స్ ఆఫీసర్లు డి.వీరయ్య, ఎండి.గౌసుద్దీన్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఎండి..జాకీర్ హుస్సైన్, సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*కొత్తగూడెం, జూలై 13 - ప్రభాతవార్త:*

జూలై 14 వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## సత్యనారాయణపురం రామాలయంలో దొంగలు పడ్డారు.

### కేసు నమోదు చేసిన ఎస్ఐ తిరుపతి

*బయ్యారం,ప్రభాత వార్త,జులై 13.*



బయ్యారం మండలంలోని సంతులాల్ పోడు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో శ్రీ కోదండరామ ఆలయంలో శనివారం అర్ధరాత్రి సుమారుగా 12.56 సమయంలో ఆలయంలో దొంగలు పడినట్లు గ్రామస్తులు,స్థానికులు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయంలో హుండి ని,గడ్డ పలుగుతో పగుల గొట్టి దానిలో



నగదును ఎత్తుకెళ్లే ప్రయత్నం చేయగా ఆలయం పక్కనే నివాసం ఉండే స్థానికులకు దొంగలు వచ్చిన విషయం శబ్దాలు వినపడడంతో స్థానికులు బయటకు వచ్చి దొంగ వెంట పరిగెత్తడంతో దొంగ పారి పోయినట్లు వారు తెలిపారు.హుండిని ఆలయం కమిటీ నిర్వాహకులు పరిశీలించగా,దొంగ హుండీలో నగదు తస్కరణకు వీలు కాకపోవడంతో గడ్డ పలుగు వదిలి,పారిపోయినట్లు తెలిపారు.ఆలయంలో సిసి పుటేజీల ఆధారంగా దొంగలు ఎవరు అనేది విచారణ ఉంది.దీనిపై బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఆలయ కమిటీ వారు పిర్యాదు మేరకు ఎస్ఐ తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్ర ఉత్తమ వైద్యునిగా ఎంపికైన డాక్టర్ జగధీశ్వర్

*మహబూబాబాద్ బ్యూరో,ప్రబాతవార్త:*

రాష్ట్ర వైద్య విధాన పరిషత్ మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్.ఏం.ఓ డాక్టర్ జగధీశ్వర్ ను రాష్ట్ర ఉత్తమ వైధ్యానిగా ఎంపిక చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ యునైటెడ్ మెడికల్!!హెల్త్ ఎంప్లాయూస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బైరపాక శ్రీనివాస్, రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్, టిఎంజివోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్, భద్రాచలం జిల్లా ఆసుపత్రి చీఫ్ రేడియో గ్రాఫర్ పాలకుర్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డాక్టర్ జగధీశ్వర్కు బొకే అంధజెసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ జగధీశ్వర్ సర్విస్ ను మెచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ డాక్టర్గా గుర్తించడం మహబూబాబాద్ జిల్లా గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ మేరకు డాక్టర్ జగధీశ్వర్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.



# సాగునీటి కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

బీబీనగర్, జూలై 13 (ప్రభాతవార్త):

సాగునీటి కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తున్నదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ లు అన్నారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఇరిగేషన్ అధికారులతో కలిసి పునాది గాని కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బునాదిగాని, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువల మరమ్మత్తుల పనులకు రూ.500 కోట్ల నిధులు ప్రభుత్వాన్ని నుండి మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికే దక్కుతుందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కాల్వల మరమ్మతు పనులు పూర్తి కావడానికి రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బొమ్మ గోని ప్రతిభ బస్వయ్య గౌడ్, మక్త అనంతారం గ్రామ శాఖ అధ్యక్షులు జంగయ్య, వెంకటేష్, మహేందర్, ఎం.డి మోహిన్ తదితరులు పాల్గొన్నారు.



# కొండమడుగు అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల కార్యక్రమం

బీబీనగర్, జూలై 13 (ప్రభాతవార్త):

మండలంలోని కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగళ్ళ బాబురావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాలుగో వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఉప సర్పంచ్ కడెం సాయిలు సన్మానించారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ జ్ఞానమాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి, మాజీ దేవస్థానం కమిటీ చైర్మన్ భుషపాక మల్లేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చీర ఐలయ్య, ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షుడు పాండు, కడెం జంగయ్య, మొలగరం బాల నరసింహ్మ, మంద అశోక్ బొడ్డు శివ బాబు, శివగల్ల భానుచందర్, బొడ్డు భాస్కర్, మునిగళ్ళ కృష్ణ, బండారి రాము, ఎడ్ల బాబు, మంద ఆనంద్, మొలగరం భరత్, లోకేష్, రాము, కాడిగళ్ళ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బోనాల పండగ

భువనగిరి రూరల్ జూలై 13 (ప్రభాతవార్త)

: భువనగిరి పట్టణ కేంద్రంలోని కుమ్మరి వాడలో పోచమ్మ తల్లి ఆలయంలో ఆదివారం అంగరంగ వైభవంగా బోనాల పండుగ ఉత్సవాలు నిర్వహించారు. బోనాల పండగకు ముఖ్యఅతిథిగా హాజరైన భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డికి కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో స్వాగతం పలకడంతో పోచమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని, అందరికీ మంచి జరగాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ వి కిరణ్ కుమార్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘునందన్, నాయకులు తాడేం రాజశేఖర్, కాలేరు లక్ష్మణ్, అశోక్, సుభాష్, సురేష్ యాదవ్, నితీష్, సూరజ్, యాస సంతోష్, ఇంద్ల శ్రీను, సైదులు, శివకుమార్, విక్రమ్, కుమ్మరి కుల సభ్యులు కిష్టయ్య, చంద్రయ్య, బాలసత్తయ్య, సత్యనారాయణ, తడూరి అంజయ్య, బాలశంకర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు

బీబీనగర్, జూలై 13 (ప్రభాతవార్త):

మండలంలోని నెమరగొముల, జియాపల్లి గ్రామాలలో ఆదివారం తెలంగాణ ప్రజల ఆత్మీయ పండుగగా, ఆధ్యాత్మికతతో పాటు సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. బోనాల పండుగలో పోతరాజులు, ఘటాల ఊరేగింపు, తెలంగాణ డప్పు వాయిద్యాల మధ్య నిర్వహించారు. ఆషాఢ మాసంలో జరిగే బోనాల పండుగ లో భాగంగా సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి బోనాల పండుగ రోజుననే ఈ రెండు గ్రామాల్లో బోనాల ఉత్సవాలు జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా స్టోన్స్ క్రషర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలిచెల్మె శ్యామ్, మన్నే బాలరాజు, మన్నె రాజేశ్వర్, ఆముదాల పాండు తదితరులు పాల్గొన్నారు



## డ్రైనేజ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

భువనగిరి, జూలై 13 (ప్రభాతవార్త):



మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర డ్రైనేజ్ సమస్యలపై బీజేపీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బ్రహ్మంగారి గుడి నుండి సీతానగర్ కు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న డ్రైనేజ్ పనులు నెలరోజులుగా ఆలస్యం కావడంతో, అక్కడి విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే 40 రోజులుగా పనులు నిలిచిపోయినప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, యంజాల నర్సింహారావు, బెల్లంకొండ ఉపేందర్, పట్నం శ్రీశైలం, పట్నం వేణు, మల్ల రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, కార్యదర్శి కొలిచెలిమి మల్లికార్జున్, మంగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

తొర్రూరు జూలై 13 (ప్రభాతవార్త



తొర్రూరు మున్సిపల్ పరిధిలోని 2వ వార్డుకు చెందిన కురుమ ముఖేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆదివారం 2వ వార్డు మాజీ కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్, కాంగ్రెస్ నాయకులు తూనం శ్రావణ్ కుమార్ సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. పట్టణంలో పేదలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. పేదలకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి బిక్షం గౌడ్, సునీల్ నాగర్పోయిన రాజు ఎర్రబోయిన సంతోష్, అనిల్ పూతాటి భరత్ భైంసా రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్ల పెంపు కోసం మహాగర్జన

: ఆత్మకూరు(ఎం), జూలై 13 (ప్రభాతవార్త):

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల ప్రకారం దివ్యాంగుల పెన్షన్, ఆసరా పెన్షన్ దారుల కోసం ప్రభుత్వం హామీ ఇచ్చిన పెన్షన్ పెంపును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, వచ్చే ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో మహా గర్జన పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ వెల్లడించారు. మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఆసరా పెన్షన్ దారుల పోరాట సమితి సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంను నాయకులు దండు గోపాల్, జానకిల అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, విహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి లోడి ధనుంజయ్య గౌడ్ లు పాల్గొని మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు అన్ని రకాలైన ఆసరా పెన్షన్ లను పెంచాలని డిమాండ్ చేస్తూ, జూలై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన ఛలో పెన్షన్ దారుల జిల్లా సన్నాహక గర్జనకు పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ తెలుగు రాష్ట్రాల్లో పెన్షన్ లు పెరగడం వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాటాల ఫలితమేనని, వికలాంగులను ఇంటి వాళ్లే భారంగా భావించి దూరం పెట్టిన వారికి భరోసాగా నేను ఉంటా అని మంద కృష్ణ మాదిగ పెన్షన్ పెరగాలని పోరాటం చేసిన గొప్పనేతని, పెన్షన్ లను పెంచాలని ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మానవతా కోణంలో ఆసరాలేని వారికి అండగా నిలవాలని అన్నారు. అనంతరం నూతనంగా విహెచ్ పిఎస్ వృద్ధుల, వితంతువుల ఆసరా పెన్షన్ దారుల పోరాట సమితి నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విహెచ్ పిఎస్ ఆసరా పెన్షన్ దారుల సంఘం నాయకులు దండు యాదగిరి ముదిరాజ్, సంగి యాదమ్మ, ఏనుగు సత్తి రెడ్డి, కోడిత్యాల జనార్దన్ గుప్త, ఏలూరి సిద్దిరాములు, ఏనుగు లక్ష్మా రెడ్డి, వస్తుపుల సోమయ్య మాదిగ, జమ్ముల నర్సి రెడ్డి, మద్దికుంట గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



### బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ విఫలం

### భువనగిరిలో గులాబీ జెండా ఎగరవేయాలి ఖాయం

*భువనగిరి రూరల్ జూలై 13 ప్రభాతవార్త :*

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపె ధ్యేయంగా ప్రతి కార్యకర్త కృషి చేసి, భువనగిరి జిల్లాపై గులాబీ జెండా ఎగరవేయాలని జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,... గత పార్లమెంటు ఎన్నికల్లో రైతుబంధు వేసి, మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న క్రమంలో రైతు భరోసాని ఎన్నికల భరోసాగా మారుస్తూ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగు రాకేష్ రెడ్డి మాట్లాడుతూ,... పది సంవత్సరాలు కేసీఆర్ హయంలో గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేశారని పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక లు, పల్లె ప్రగతి, క్రీడా ప్రాంగణంలు, స్మశాన వాటిక ప్రాంగణములు, పల్లె పల్లెకు హరితవనం లు, ప్రతి గ్రామానికి ప్రతి పల్లెలకు వైకుంఠధామం లు, తో పాటు వేల కోట్లు వెచ్చించి గ్రామాలలో అనేక రకాలుగా అభివృద్ధి చేశారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 18 నెలలో చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కమిటీల పేరుతో లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని,కాంగ్రెస్ కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఇష్ట అనుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటివరకు 750 మంది రైతులు ఆత్మహత్య లు చేసుకున్నారని కాంగ్రెస్ వైఫల్యాలను కార్యకర్తలు గ్రామీణ ప్రజలకు వివరించాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కందేపల్లి వద్ద పంప్ హౌస్ నుండి మల్లన్న సాగర్, ద్వారా బస్వాపురం ప్రాజెక్టును నీళ్లతో నింపి రైతులకు సాగునీరు అందించి ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కార్యచరణ తయారు చేసుకుని రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేయబడతామని ఆమే హెచ్చరించారు.ఆలేదు మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూ,... బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని జీవోలు తెచ్చి బీసీలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నామని చెప్పి, ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి, అభివృద్ధి చేయడంలో పూర్తిగా కాంగ్రెస్ పార్టీ విఫలం చెందిందని అన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఏవైనాయని, స్కూటీ,లు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు. 6 గ్యారంటీలలో ఇంతవరకు ఏ యొక్క పథకం పూర్తి చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్లమెంటు ఇన్చార్జి క్యామ మల్లేష్ జిల్లా నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి,మాజీ జెడ్పిటిసి,మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*మిర్యాలగూడ. జూలై 13 ప్రభాతవార్త*





ఉచిత వైద్య శిభిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. తెలంగాణ సిక్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షురాలు, మాజీ ఎస్పీఎఫ్ డీజీ తేజ్ దీప్ కౌర్ ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించి మాట్లాడారు. నిరుపేద సిక్కు మతస్తుల ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలు నిర్వహించడం పట్ల అభినందనీయమన్న కలెక్టర్, పేద సిక్కుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న హబ్బో సంస్థకి ఐదు లక్షలు కేటాయింపుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎస్పీఎఫ్ మాజీ డిజి తేజ్ దీప్ కౌర్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిభిరానికి ఖమ్మం, విజయవాడ, సూర్యాపేట, కోదాడ, నల్గొండ, చిట్యాల ప్రాంతాల నుంచి పేదలు వచ్చినట్లు తెలిపారు. అనంతరం స్థానిక టాకా రోడ్డులో ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ ని సభ్యులు ప్రారంభించారు. పేద రికంలో ఉన్న సిక్కులకి ఇండ్ల స్థలాలు కేటాయించాలని కలెక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, మాజీ కౌన్సిలర్ అమృతం దుర్గ సత్యం, పరమేందర్ సింగ్, మాన్సింగ్, దర్శన్ సింగ్, ఇందర్ సింగ్ ,కిరణ్ అజిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా మైసమ్మ బోనాల మహోత్సవాలు

*చౌటుప్పల్, జూలై 13 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో హైద్రాబాద్-విజయవాడ ప్రధాన జాతీయ రహదారి పక్కనే వెలసిన శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయ ంలో ఆదివారం బోనాల మహోత్సవ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలతో ఆలయ పరిసరాల్లో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సిఐ మన్మదకుమార్, మాజీ జడెఈప్టిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, ఇఓ మోహన్‌బాబులు పాల్గొని ప్రారంభించారు. వేడుకల్లో ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎస్.మోహన్‌బాబు, ఆలయ చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డిల చేతుల మీదుగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేడుకల్లో ఆలయ ధర్మకర్తలు బుర్ర స్వామి, అత్తాపురం అంజిరెడ్డి, చిట్టంపల్లి జంగయ్య, కంచర్ల ప్రవీణ్‌రెడ్డి, సోమ రాఘవేందర్‌రెడ్డి, ఎలవర్తి రవీందర్, గుండ్ల అశోక్, ఎల్లంకి రమేష్‌చారి, సంగం యాదమ్మ, మల్లేవం, పకీరు గణేష్‌రెడ్డి, చేకూరి మహేష్, ఈడుదుల లింగస్వామి, పబ్బు కిరణ్‌గౌడ్, ఆలయ అర్చకులు శివప్రసాద్ వర్మ, సిబ్బంది ఎ.సత్తిరెడ్డి తదితరులున్నారు.

# ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ సర్కార్

*చౌటుప్పల్, జూలై 13 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో హైద్రాబాద్-విజయవాడ ప్రధాన జాతీయ రహదారి పక్కనే వెలసిన శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో బోనాల మహోత్సవ వేడుకలను ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించగా, వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో విరాజిల్లాలని మైమస్మ తల్లిని వేడుకున్నామని తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలపై తనదైన శైలిలో ఆరు గ్యారంటీ మోసాలుగా అభివర్ణించారు. బతుకమ్మ చీరెలు బందు పెట్టారు. పించను పైసలు పెంచుతామని మోసం చేశారన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి నేటి వరకు ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో లబ్దిదారుల ఎంపికలో అనేక అవక్రమాలకు తావిస్తూ ఎంపిక చేశారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచు బొంతల ఓం ప్రకాష్, ఈద్దుల వెంకటేశం, గ్రామ బిఆర్ఎస్ కన్వీనర్ ముదిగొండ వెంకటేష్, కో-కన్వీనర్ జొన్నగంటి గోపాల్, శిలువేరు వెంటకేశం, బుర్ర జంగారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ గుర్రం శివకుమార్, మల్కాగిజి శ్రీశైలం, యూత్ కన్వీనర్ చామట్ల పరమేష్, ప్రచార కార్యదర్శి రాచర్ల వెంటకేశం, శివగౌడ్‌లతో పాటు పాటు బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, పర్వతాలు, చిన్నం బాలరాజు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.





# వైభవంగా అతివల గోరంటాకు పండుగ

**- అందంతోపాటు ఆరోగ్యాన్నిచే గోరింటాకు**

*జనగామ టౌన్, జూలై 2 ప్రభాతవార్త :*
ఆషాడమాసం వచ్చిందంటే మన ఆడపడుచుల చేతులకి గోరింటాకు తప్పనిసరి... ఆషాడంతోపాటు అట్లతద్దీన, ఇతర శుభకార్యాలలో కూడా గోరింటాకు పెట్టుకోవడం మంచిదని పెద్దలు చెబుతారు.... ఈసందర్భంగా ఆషాడ మాసంలో అతివల గోరంటాకు పండుగను జనగామ జిల్లాకేంద్రంలోని జనగామరెడ్డి మగువా కిట్టి మహిళల





ఆధ్వర్యంలో ఆదివారం అందానికి ఆనందానికి ప్రతీకగా నిలుస్తున్న గోరింటాకు పండుగ ఉత్సవాలను, అమ్మవారి పూజా కార్యక్రమాలను మహిళలు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా సభ్యులందరూ నిర్దేశిత కాలంలో సమావేశమై అమ్మవారి విగ్రహానికి అలంకరణ చేసిన అనంతరం వరుసగా అందరూ గోరంటాకు నూరి పెట్టుకొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి సంబంధించిన భక్తి పాటలు తరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంవత్సరానికి కొన్నిసార్లు గోరింటాకును ఉపయోగించడం వల్ల మన ఆరోగ్యానికి మేలుజరుగుతుందని, ముఖ్యంగా ఆషాడంలో గోరింటాకు లేతగా, చిగుళ్లుగా ఉంటుందని, ఈ ఆకులను కోయడం కూడా ఆరోగ్యానికి మంచిదన్నారు. గోరంటాకు కేవలం అందంకోసమే కాదని ఆరోగ్యానికి కూడా ఎంతో మేలుచేస్తుందన్నారు. ఆషాడంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడుతుందని, ఈ మార్పువల్ల శరీరంలో కఫదోషాలు ఏర్పడుతాయని, గోరింటాకు శరీరాన్ని చల్లబరుస్తు వేడిని తగ్గిస్తుందన్నారు. దీనివల్ల దోషాలు మన శరీరాన్ని చుటుముట్టకుండా కాపాడుతుందన్నారు. అదేవిధంగా కొత్తగా పెళ్లయిన ఆడపడుచులు ఆషాడంలో పుట్టింటికి వస్తారని, ఈసమయంలో గోరింటాకు పెట్టుకోవడం వారి సౌభాగ్యానికి గుర్తుగా చెబుతారన్నారు. ఈ గోరంటాకు వేడుకలో తాడూరి మమత, ఆమెడపు హైమ, గోదల రమాదేవి, జిల్లెల జ్యోతి, చెట్టిపల్లి పుష్ప, చామకూరి కవిత, చల్ల కవిత, మాసపేట సునీత, చెంచారపు శ్రీలత, గొట్టం స్వప్న, గొట్టం రాధిక, గాడిపల్లి నళిని, గుండ స్వాతి, పప్పుల స్వాతి, నందికొండ వాణి, జీడిమెట్ల స్వప్న, బీరం మంజుల, రొండ్ల స్రవంతి, ఆలేటి మున్ని, అనిరెడ్డి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ప్రశాంతంగా ఎస్సీసెల్ అర్హత పరీక్ష!

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 13 ప్రభాతవార్త :*
రాష్ట్ర ఎస్సీసెల్ ఆధ్వర్యంలో వివిధ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు కాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల ఎంపికకోసం ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన అర్హత పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ పరీక్షకు 440మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, ఈ పరీక్ష ఉదయం 10:30నుండి మధ్యాహ్నం 1:30వరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ అర్హత పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు 10నెలలపాటు ఉచిత భోజన వసతితో పాటు సివిల్ సర్వీస్ ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని షెడ్యూల్ కులాల సెల్ ప్రాంతీయ అధికారి డాక్టర్ జగన్ వివరించారు. పరీక్షలను పరిశీలించిన వారిలో ఎస్సీవెల్ఫేర్ అధికారి బి నిర్మల, కళాశాల పరీక్షలను నిర్వహణ అధికారి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రమాదేవి పాల్గొన్నారు.



## ఆచార్య శ్రీనివాసరావుకు సేవాజ్యోతి లైఫ్‌టైం అచీవ్‌మెంట్-2025 అవార్డు ప్రధానం

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 13 ప్రభాతవార్త :*



పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ లో అల్లూరి సీతారామరాజు మెమోరియల్ ఆర్గనైజషన్, విశాఖపట్నం వారు సేవ జ్యోతి లైఫ్ అచ్చివ్మెంట్-2025 అవార్డును శ్రీ శ్రీ మెమోరియల్ ట్రస్ట్, విశాఖపట్నం వారు సేవజ్యోతి స్టేట్ అవార్డు 2025ను కాకతీయ యూనివర్సిటీ, ప్రభుత్వ పాలనా శ్నాస్త్ర, హెచ్ఆర్ఎం ప్రొఫెసర్ శ్రీనివాస రావు పెదమళ్ళకు అందజేశారు చిన్నత్నంనం రెండు సంవత్సరాలు అప్పుడే పోలియోవల్ల రెండుకాళ్ళు పోయిన అత్యంత ఆత్మవిశ్వాసంతో అంచలంచెలుగా ఎదుగుతూ కాకతీయ యూనివర్సిటీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ప్రొఫెసర్‌గా, విభాగాధిపతిగా వరంగల్‌లో పని చేస్తున్నారు. శ్రీనివాసరావుకు యూనివర్సిటీలో అప్పజెప్పిన భాద్యతలు, పదవులు అత్యంత నిజాయితీ, సమయపాలనా, అంకితభావంతో పని చేస్తూనే మరొక్క వైపు దివ్యాంగుడు కావున తన జాతి దివ్యాంగుల కొరకు నిరంతరం పనిచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో దివ్యాంగుల సంక్షేమపథకాల పనితీరు మీద పిహెచ్.డి. 2006 చేశారు. అదేవిధంగా ఐసియస్‌యస్ఆర్ న్యూఢిల్లీ, మేజర్ రీసెర్చ్ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల విద్య, ఉపాధి స్థితిగతుల మీద 2018లో పూర్తి చేశారు. తను మొత్తం 120వ్యాసాలు రాస్తే అందులో 60వ్యాసాలు దివ్యాంగుల సమస్యల మీదనే రాయటం జరిగింది. తన పర్యవేక్షణలో తొమ్మిది మంది డాక్టరేట్స్ పొందారు. ఇంకా పదిమంది రీసెర్చ్ స్కాలర్స్‌గా కొనసాగుతున్నారు. శ్రీనివాసరావు ఒక అకాడమిక్‌గా సేవలందించడంతో పాటు గత 30సంవత్సరాలు నుండి దివ్యాంగుల సమస్యలు మీద నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్నారు. "ఏ సొసైటీ ఫర్ రైట్స్ అండ్ ఎంపవర్మెంట్ అఫ్ డిఫరెంట్లీ ఏబ్లెడ్ పర్సన్స్" చైతన్యంచేసే సంస్థను నడుపుతున్నారు. అంతేకాక 1996 నుండి 2014 వరకు తెలంగాణ ఉద్యమంలో దివ్యాంగులందరితో పలు ఉద్యమాలు చేయటం జరిగింది. ఒక్క దివ్యాంగుల కొరకే కాకుండా అనేక రుగ్మాతల మీద పనిచేసే సంఘాలకు నాయకత్వం, మార్గదర్శకాలు చేశారు. తాను ఇదవరకే రాష్ట్ర స్థాయిలో, దేశ స్థాయిల్లో పలు అవార్డులు తీసుకొన్నారు.

# పేరా టైక్వాండోకు ఎంపికైన మాచర్ల కృష్ణవేణికి అభినందనలు

**-ఎన్ఆర్ఐ ప్రతినిధులు**

**రూ.1.50లక్షల అందచేత**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగాము :*
జనగామ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డుకు గల టీవీఎస్ షోరూం హాల్‌లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ఎన్నారై డాక్టర్ అతికం గిరి, డాక్టర్ అతికం శ్రీనివాస్ గౌడ్ ఏషియా గేమ్స్ పేరా టైక్వాండోకు ఎంపికైన దివ్యాంగురాలు మాచర్ల కృష్ణవేణి ని అభినందించారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్పూర్ మండలం విశ్వనాథపురం గ్రామానికి చెందిన మాచర్ల కృష్ణవేణి గౌడ్ చిన్నతనం నుండి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి దివ్యాంగురాలు అయినప్పటికిని ప్రతిభకు అంగవైకల్యం అడ్డుకాదని పట్టుదలతో ప్రయత్నిస్తే ఏదైనా సాధించవచ్చు అనే లక్ష్యంతో చదువులతోపాటు క్రీడారంగంలో కూడా ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో భారతదేశ స్థాయిలో ఎన్నో ఛాంపియన్షిప్ లను అధిరోహించి గోల్డ్ మెడలు సాధించి, నేడు భారతదేశం తరపున మలేషియాలో ఈనెల 28నుండి ఆగస్టు రెండో తేదీ వరకు జరగనున్న గేమ్స్‌కు ఎంపికై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, తెలంగాణ గౌడ సంఘం జనగామ జిల్లా



అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్ ద్వారా తెలుసుకుని మాచర్ల కృష్ణవేణి మలేషియా వెళ్లడానికి 1.50లక్షలు ఖర్చవుతుంది(ఫ్లైట్ టికెట్, ఫుడ్ అండ్ హోటల్ అకామినేషన్, ఎంట్రన్స్ ఫీ, లోకల్ ట్రాన్స్పోర్ట్, ప్లేయింగ్ కిట్) కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్ట్ సభ్యులకు నాతి గణేష్ ద్వారా తెలియజేయగా వెంటనే స్పందించి మాచర్ల కృష్ణవేణి కిఖర్చుల నిమిత్తం రూ.1.50లక్షలను ఆర్థిక సాయం అందచేశారు. అలాగే వీరి కళ కరాటే కోచ్ ఎండి.అబ్బాస్‌కు రూ.5వేలు గిఫ్టుచెక్ అందజేశారు. ఆదివారం కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సభ్యులు ఎన్ఆర్ఐ డా.అతికం, స్థానిక ప్రతినిధులు నాతి గణేష్, డా.అతికం శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. ఈసహకారాన్ని చూసి స్పందించిన గోపగోని సుగుణాకర్ జనగామ జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షులు రూ.5వేలు, చిలువేరు అబిగౌడ్ ఆర్టిఏ మెంబర్ రూ.3వేలు, బూడిది గోపి, బాల్నే వెంకట మల్లయ్య, దూడల సిద్ధయ్య,బైరగోని మల్లేశం, తాళ్లపల్లి రాజుగౌడ్, దూడల రాజాసంపత్‌గౌడ్‌లు ఒక్కోక్కరు రూ.2వేల చొప్పున అందచేయగా, చీకట్ల నవీన్ గౌడ్ రూ.5వేలు చేతి ఖర్చులకోసం సహాయం నగదుగా అందజేశారు. ఈసందర్భంగా ముందుకు వచ్చి తనకు ఆర్థికసహాయం చేసిన కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారికి, స్థానికంగా నాయకులు, దాతలకు మాచర్ల కృష్ణవేణి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మలేషియాలో జరగబోయే ఏషియన్ గేమ్స్‌లో భారతదేశం తరపున పాల్గొని గోల్డ్ మెడల్ సాధించి దేశానికి తెలంగాణ రాష్ట్రానికి తాను పుట్టిన జనగామ గడ్డకు పేరు ప్రఖ్యాతలు తెస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగారి నాగన్న, జిల్లా కమిటీ సభ్యులు బసవగాని మహేందర్, టీవీఎస్ షోరూం డీలర్ బొల్లపల్లి విశ్వనాథ్ గౌడ్, గోపా జిల్లా కోశాధికారి రాజా సంపత్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి మార్క ఉపేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగయ్యకు కేయూ డాక్టరేట్

*తొర్రూరు జులై 13 ప్రభాతవార్త*
మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు నాగయ్య వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ సాధించారు. తాజాగా వరంగల్ లోని కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా నాగయ్య డాక్టరేట్ అందుకున్నారు. తెలుగు విభాగంలో ప్రొఫెసర్ పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో 'శిరంశెట్టి కాంతారావు సాహిత్యం-సమగ్ర పరిశీలన 'అనే అంశంపై పరిశోధన నిర్వహించి విజయవంతంగా పీహెచ్ డీ పూర్తి చేశారు. పలు అంతర్జాతీయ, జాతీయ సదస్సుల్లో పాల్గొని పత్ర సమర్పణలు చేశారు. ప్రాథమిక విద్య స్వగ్రామమైన చెర్లపాలెంలో, ఇంటర్, డిగ్రీ తొర్రూరులో, పీజీ కాకతీయ విశ్వవిద్యాలయంలో పూర్తి చేశాడు. రాయలసీమ విశ్వవిద్యాలయంలో ఎంఈడీ చదివారు. పీహెచ్ డీ పట్టా అందుకోవడం తనకెంతో ఆనందాన్నిచ్చిందని, తన పరిశోధనకు తగ్గ గుర్తింపు లభించిందని నాగయ్య తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానికులు ఆయనను అభినందించారు.

